www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



16
రాజన్న సిరిసిల్ల
సోమవారం | 21-8-2017



సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి మహర్దశ పట్టనుంది. ఆధునిక హంగులు సమకూర్చడంతో పాటు కిడ్నీ వ్యాధిగ్రస్థుల కోసం ప్రభుత్వం డయాలసిస్ యూనిట్‌ను ఏర్పాటు చేయబోతోంది. రేపు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి లక్ష్మారెడ్డి, పురపాలక ఐటీ శాఖ మంత్రి కే. తారకరామారావులు సిరిసిల్ల ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన డయాలసిస్ కేంద్రంతో పాటు, ఐసీయూ, బ్లడ్ బ్యాంక్, ఆధునిక ప్రసూతి, లేబర్ రూంలను ప్రారంభించనున్నారు. ఎంతోమంది పేదలకు ఈ సౌకర్యాలు ఉపయోగపడనున్నాయి.

జిల్లా ఆసుపత్రికి

మహర్దశ..

- అందుబాటులోకి డయాలసిస్ కేంద్రం
- బ్లడ్ బ్యాంక్, ఐసీయూ ఏర్పాటు
- ప్రైవేటు ఆసుపత్రుల ఒప్పందంతో డయాలసిస్..
- కిడ్నీ వ్యాధిగ్రస్థులకు వరం
- రేపు ఆరోగ్య శాఖ మంత్రి లక్ష్మారెడ్డి, మంత్రి కేటీఆర్ చేతులమీదుగా ప్రారంభం

◆ ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల

2



ఐసీయూ



మహాలింగార్చనలో దీపాలు వెలిగిస్తున్న భక్తులు

వైభవంగా రుద్రయాగం..

- శ్రీస్వామివారికి ఘనంగా రుద్రాభిషేకం, మహాలింగార్చన
- రాజన్న సన్నిధిలో భక్తుల రద్దీ
- నాంపల్లి గుట్టకు పోటెత్తిన భక్తజనం

◆ వేములవాడ

3, 16

"డబుల్ పంచాయితీ..

- నిలిచిన డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణాలు
- ఇళ్ల నిర్మాణాల వద్ద బాధితుల ఆందోళన

◆ ఎల్లారెడ్డిపేట



◀ దళితులతో సమావేశమై చర్చిస్తున్న టీఆర్ఎస్ నాయకులు

4



పొలం పనుల్లో నిమగ్నమైన రైతన్న

ఖరీఫ్ పంటలకు

ఊపిరి..

- మూడు రోజులుగా కురుస్తున్న వర్షం
- ఆనందంలో అన్నదాతలు
- జిల్లాలో 14వేల హెక్టార్లలో వరినాట్లు, 50 వేల హెక్టార్లలో పత్తిసాగు
- 24 గంటల్లో 32.2 మిల్లీమీటర్ల వర్షం

◆ ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల

2



వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని వరి, పత్తి సాగు వైపు రైతులు మొగ్గు చూపారు. జూలైలో వర్షాలు లేకపోవడంతో నారు ముదిరిపోయే పరిస్థితి ఏర్పడింది. దీంతో ముఖం చాటేసిన వరుణుడు ఇక రాడేమోనని ఆందోళన చెందుతున్న సమయంలో అల్పపీడనం అన్నదాతల ఆశలను చిగురింపజేసింది. మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల జిల్లాలో వాతావరణ పరిస్థితులు మారిపోయాయి. పల్లెల్లో రైతులు, కూలీలు వ్యవసాయ పనుల్లో బిజీగా మారిపోయారు. శనివారం రాత్రి నుంచి ఆదివారం వరకు జిల్లా వ్యాప్తంగా 32.2 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. జిల్లా వ్యాప్తంగా జూన్ నుంచి ఇప్పటివరకు సాధారణంగా 534 మిల్లీమీటర్ల వర్షం కురవాల్సి ఉండగా 407.3 మిల్లీమీటర్లు కురిసింది.

- వరకట్న వేధింపులకు బలైన అశ్విని
- పురుగుల మందు తాగి ఆత్మహత్య
- ఆరుగురిపై కేసు నమోదు

◆ వేములవాడ టౌన్

3



అశ్విని మృతదేహం..

పెళ్లి రోజునే తిరిగిరాని లోకాలకు..

26న కలెక్టరేట్ ఎదుట ధర్నా

సిరిసిల్ల టౌన్: కేజీబీవీ ఉపాధ్యాయులు, ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 26న కలెక్టరేట్ ఎదుట నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు పాకాల శంకర్‌గౌడ్ అన్నారు. ఆదివారం సిరిసిల్లలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2016 అక్టోబర్ 4న హైదరాబాద్‌లో నిర్వహించిన మహాధర్నా తర్వాతనే కేజీబీవీల జీతాలను పెంచాలన్న డిమాండ్‌ను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించినా సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. సమస్యలను పరిష్కరించాలని తిరిగి ఈ నెల 26న రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాలలోని కలెక్టరేట్ల ఎదుట ధర్నా చేయాలని యూనియన్ రాష్ట్ర కమిటి పిలుపునిచ్చిందన్నారు. ఉపాధ్యాయులు ధర్నాలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కని నవీన్ తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ కళాశాల తెమ్మంటే..

నర్సింగ్ కళాశాల తెస్తావా..

● పీసీసీ అధికార ప్రతినిధి ఉమేశ్‌రావు

ముస్తాబాద్: మెడికల్ కళాశాలను తెమ్మంటే సిరిసిల్లకు నర్సింగ్ కళాశాల మంజూరు చేస్తావా.. అని పీసీసీ అధికార ప్రతినిధి చీటి ఉమేశ్‌రావు పేర్కొన్నారు. ఎంబీబీఎస్ చదివి, కంపౌండర్ పనిచేసినట్లుగా మంత్రి కేటీఆర్ పరిస్థితి ఉందని విమర్శించారు. ఉమ్మడి జిల్లాకు ఇచ్చిన హామీ మేరకు ఇతర జిల్లాకు తరలిపోకుండా రాజకీయ జన్మనిచ్చిన సిరిసిల్లాకు మెడికల్ కళాశాలను తీసుకురావాలని డిమాండ్ చేశారు. సిరిసిల్లా వందశాతం వెనుబాటుతో ఉందని, మంత్రి హరీశ్‌రావు ఏవిధంగా మెడికల్ కళాశాల తీసుకువచ్చారో అలాగే సిరిసిల్లాకు తీసుకురావాలన్నారు. రూ. 1000 కోట్ల మెడికల్ కళాశాల తీసుకుంంావాల్సింది పోయి, రూ. 36 కోట్ల నర్సింగ్ కళాశాలను తీసుకువస్తున్నారన్నారు. మెడికల్ కళాశాల ఇతర జిల్లాలకు తరలిపోతే ఆందోళన తప్పదని పేర్కొన్నారు.

ఢిల్లీ స్టడీ టూర్‌లో మార్కెట్ కమిటీ పాలక వర్గం

గంభీరావుపేట: స్టడీ టూర్‌లో భాగంగా గంభీరావుపేట మార్కెట్ కమిటీ పాలక వర్గ సభ్యులు ఢిల్లీకి వెళ్లారు. ఆదివారం ఢిల్లీలోని ఎర్రకోట, రాజ్‌ఘాట్‌తో పాటు కరోల్‌బాగ్ ఫ్రూట్స్ మార్కెట్‌ను సందర్శించారు. అక్కడి నుంచి కుతుబ్ మినార్, లోటస్ టెంపుల్‌ను సందర్శించారు. ఢిల్లీ వెళ్లిన వారిలో మార్కెట్ కమిటీ ఉపాద్యక్షుడు గోగు లింగమ్ యాదవ్, డైరెక్టర్లు హైమద్, నాగరాజు, రాజేందర్, పాపారావు, హన్మండ్లు తదితరులు ఉన్నారు.

ఖరీఫ్ పంటలకు ఊపిరి

ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల: వర్షాలు ఇక పడవేమోనని జిల్లాలో రైతులు ఆందోళన చెందుతుండగా అల్ప పీడనం వారి ఆశలను మళ్లీ చిగురింపజేసింది. మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలు అన్నదాతకు ఊరటనిస్తున్నాయి. జిల్లాలో ఇప్పటికే బోరు బావుల ఆధారంగా రైతులు 80 శాతం వరకు పంటలను సాగు చేశారు. ప్రస్తుతం పడుతున్న వర్షాలతో మిగిలిన సాగును పూర్తి చేసుకోవడానికి బిజీగా మారారు. జిల్లాలో వర్షాలపై ఆశలతో రైతులు గత ఖరీఫ్ సాగు కంటే 18 వేల 963 హెక్టార్లలో సాగును పెంచారు. జిల్లాలో 1,54,606 సాగు విస్తీర్ణం కాగా గత సంవత్సరం ఖరీఫ్ లో 70,311 హెక్టార్లలో సాగు చేశారు. ఈసారి ఖరీఫ్ లో 82,782 హెక్టార్లలో సాగుకు రైతులు సిద్ధప డ్డారు. ఇప్పటి వరకు 70వేల హెక్టార్లలో మాత్రమే వివిధ పంటలు సాగయ్యాయి.

22వేల 834 హెక్టార్ల వరి సాగు విస్తీర్ణం కాగా 14 వేల హెక్టార్లలో వరినాట్లు వేశారు. ప్రస్తుతం అల్పపీడనంతో మళ్లీ వర్షాలు రావడంతో మిగతా వరి నాట్లుపూర్తి చేసుకుంటున్నారు. పత్తి 51వేల 548 హెక్టార్లలో సాగు సిద్ధమై 50వేల హెక్టార్లలో సాగు చేశారు. మొక్కజొన్న 3,263 హెక్టార్లకు గాను 1,903 హెక్టార్లు, కందులు 1,003 హెక్టార్లకు 576 హెక్టార్లు, పెసర్లు 776 హెక్టార్లకు 328 హెక్టార్లు, మినుములు 41 హెక్టార్లకు 10 హెక్టార్లు, సోయాబిన్ 365 హెక్టార్లకు 38 హెక్టార్లు, మిర్చి 131 హెక్టార్లకు గానూ 41 హెక్టార్లు, చెరుకు 73 హెక్టార్లకు 2 హెక్టార్లు, పసుపు 104 హెక్టార్లకు 57 హెక్టార్లు, ఆముదం 76 హెకార్టకు 9 హెక్టార్లు,



పెరుగుతున్న పత్తి

ఇతర పంటలు 2,492 హెక్టార్లకు 517 హెక్టార్లలో మాత్రమే ఇప్పటి వరకు సాగు చేశారు. ప్రస్తుతం కురిసిన వర్షాలు పంటలకు జీవం ఇచ్చాయి.

మూడు నెలల్లో 407.3 మిల్లీమీటర్ల వర్షం

రాజన్న సిరిసిల్ల రైతాంగం వర్షాభావ పరిస్థితులతో సతమతమవుతుండగా మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలు కొంత ఊరటనిచ్చాయి. సాధారణ వర్షంతో పోల్చుకుంటే జిల్లాలో ఇప్పటికీ తక్కువ వర్షపాతమే ఉంది. ఇప్పటి వరకు 534.2 మిల్లీమీటర్ల వర్షం కురవాల్సి ఉండగా 402.3 మిల్లీమీటర్లు కురిసింది. జూన్‌లో కొంత వర్షాలు ఆశలు కల్పించినా జూలైలో పూర్తిగా కనుమరుగయ్యాయి. జూలై మాసంలో 48 మి.మీ. వర్షపాతం తగ్గిపోయింది. ఆగస్టులో మళ్లీ అల్పపీడనం ప్రభావంతో వర్షాలు కురవడంతో రైతులు ఊరట చెందుతున్నారు. ఈ వర్షాకాలం సీజన్‌లో మండలాల వారిగా చూస్తే సిరిసిల్ల మండలంలో 526.37 మిల్లీమీటర్లకు గాను 521.37 మిల్లీమీటర్లు వర్షపాతం నమోదయింది. రుద్రంగి 626.9కు 360.4 మి.మీ., చందుర్తి608.9కు 406.35 మి.మీ., వేముల వాడ రూరల్ 574.1కు 458.0 మి.మీ., బోయిన పల్లి 517.1కు 395.05 మి.మీ., వేములవాడ 574.1కు 490.3 మి.మీ., కోనరావుపేట 567.6కు 521.37 మి.మీ., వీర్నపల్లి 513.6కు 405.7 మి.మీ., ఎల్లారెడ్డిపేట 513.6కు 394.05 మి.మీ., గంభీరావుపేట 507.05కు 393.93 మి.మీ., ముస్తాబాద్ 418.4కు 478.0 మి.మీ. తంగళ్లపల్లి 526.6కు 369.9 మి.మీ., ఇల్లంతకుంట 469.7కు 289.59 మిల్లీమీటర్ల వర్షం కురిసింది.

అల్ప పీడనంతో కురుస్తున్న వర్షాలు

మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల జిల్లాలో వాతావరణ పరిస్థితులు మారిపోయాయి. పల్లెల్లో మళ్లీ వ్యవసాయ పనుల్లో రైతులు, కూలీలు బిజీగా మారిపోయారు. శనివారం రాత్రి నుంచి ఆదివారం వరకు జిల్లా వ్యాప్తంగా 32.2 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. రుద్రంగిలో 40.15 చందుర్తిలో 32.65, వేములవాడ రూరల్‌లో 35.75, బోయిన్‌పల్లిలో 45.04, వేములవాడలో 29.5, సిరిసిల్లలో 38.8, కోనరావుపేటలో 35.6, వీర్నపల్లిలో 10.5, ఎల్లారెడ్డిపేటలో 38.0, గంభీరావుపేటలో 63.65, ముస్తాబాద్‌లో 25.3, తంగళ్లపల్లిలో 5.8, ఇల్లంతకుంటలో 14.8 మి.మీ. వర్షం నమోదైంది.

జిల్లా ఆసుపత్రికి మహర్దశ



డయాలసిస్ యూనిట్



బ్లడ్ బ్యాంక్



ఐసీయూ

ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల: జిల్లా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన డయాలసిస్ కేంద్రం ఎంతో మంది పేదలకు ఉపయోగపడనుంది. రాష్ట్రంలో రోజురోజుకు పెరుగుతున్న కిడ్నీ వ్యాధిగ్రస్థులకు డయాలసిస్ భారంగా మారుతుంది. ఈ క్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లాలో దాదాపు 300ల మంది కిడ్నీ వ్యాధిగ్రస్థులకు ఉపయోగపడనుంది. జిల్లాకు చెందిన కిడ్నీ వ్యాధిగ్రస్థులు డయాలసిస్ కోసం కరీంనగర్, హైదరాబాద్‌లోని ప్రైవేటు ఆసుపత్రులకే వెళ్లాల్సి వచ్చేది. ప్రతి వారానికొకసారి గంటల తరబడి ప్రయాణం చేసి వెళ్లడం వల్ల ఆరోగ్యం కూడా దెబ్బతింటుంది.

ఈ పరిస్థితుల్లో ప్రైవేటు సంస్థ ఒప్పందంతో సిరిసిల్ల ఏరియా ఆసుపత్రిలో డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. డయాలసిస్ ఆరోగ్యశ్రీ ద్వారా చేస్తారు. ఇందుకు ఒక్కో డయాలసిస్ రూ.1,375 చెల్లించ నున్నారు. డయాలసిస్ కేంద్రంలో ప్రత్యేక వైద్య నిపుణున్ని కూడా నియమిం చారు. డయాలసిస్ కోసం కార్డియాలజిస్ట్, నెఫ్రాలజీ, గ్యాస్ట్రోఎంట్రాలజీ, యూ రాలజీ నిపుణులు కూడా అందుబాటులో ఉంచుతారు.

బ్లడ్ బ్యాంక్‌తో ఉపయోగాలు ఎన్నో

రాజన్న సిరిసిల్ల జిల్లాలో బ్లడ్‌బ్యాంక్ లేకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తం అందుబాటులో లేక కరీంనగర్, వరంగల్‌కు వెళ్లాల్సిన పరిస్థితులు కలుగుతున్నాయి. సిరిసిల్లలో రక్తదాతలు ఎక్కువగా ఉన్న నిల్వ చేసుకోనే అవకాశం లేకపోవడంతో వివిధ సంస్థలు సిరిసిల్లలో రక్తం సేకరించి ఇతర ఆసుపత్రులకు తరలిస్తున్నాయి.. సిరిసిల్ల జిల్లా ఆసుపత్రిలో రోజుకు పది యూనిట్ల రక్తం అవసరమవుతుంది. అందుకోసం నెలకు రూ.10లక్షల వరకు రోగులు ఖర్చు చేస్తున్నారు. ప్రస్థుతం బ్లడ్‌బ్యాంక్ ఏర్పాటు చేయనుండడంతో సమస్య తీరనుంది.

ఇంటెన్సివ్ కేర్ యూనిట్

సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రిలో రూ.1.35 కోట్లతో ఐసీయూ విభాగాన్ని 10 పడకలతో ఏర్పాటు చేస్తున్నారు. అందులో రెండు వెంటిలేటర్లు కూడా అందుబాటులో ఉంచారు. ఐసీయూలో ఉండే రోగులకు ప్రతి రోజు 10 నుంచి 20 వేల రూపాయల వరకు ఖర్చు అవుతుండగా సిరిసిల్లలో ఏర్పాటు చేసిన ఐసీయూ వల్ల పేదలకు ఆర్థికభారం తప్పనుంది.

రాజన్న సన్నిధిలో రుద్రయాగం

● శ్రీస్వామివారికి ఘనంగా రుద్రాభిషేకం, మహాలింగార్చన

వేములవాడ : దక్షిణకాశీ వేములవాడ శ్రీరాజరాజేశ్వర క్షేత్రంలో ఆదివారం రుద్రయాగం ఘనంగా నిర్వహించారు.

శ్రావణ చతుర్ధశి, మాస శివరాత్రి సందర్భంగా ఆలయ స్థానాచార్యులు గోపన్నగారి శంకరయ్య నేతృత్వంలో 11 మంది రుత్విజులు, వేదపండితులు ఉదయం శ్రీరాజరాజేశ్వరస్వామివారికి మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వ హించారు. అనంతరం శ్రావణమాస ప్రత్యేక పూజల సత్వర ఫలితం కోసం శ్రీస్వామివారి కల్యాణ మంట పంలో రుద్రయాగం నిర్వహించి పూర్ణాహుతి గావిం చారు. ఎనిమిది మంది వేద పండితులు నాగిరెడ్డి మండపంలో వేదపారాయణం గావించారు. సాయం త్రం గం.6-30లకు శ్రీస్వామివారికి మహాలింగార్చన నిర్వహించారు. ఈ సందర్భంగా 365 మట్టి లింగాలను రూపొందించి లింగాకారంలో అమర్చారు. 365



రుద్రయాగం నిర్వహిస్తున్న అర్చకులు



మహాలింగార్చన నిర్వహిస్తున్న అర్చకులు

పిండి ప్రమిదలను లింగాకారంలో అమర్చి జ్యోతులు వెలిగించారు. ఆలయ ఈవో దూస రాజేశ్వర్, బిజెపి జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, నగరపంచాయతీ చైర్‌పర్సన్ నామాల ఉమ, ఆలయ ఏఈవో ఉమారాణి, సిబ్బంది, భక్తులు ఈ సందర్భంగా శ్రీస్వా మివారిని దర్శించుకున్నారు.

పాతకక్షలతోదాడి

సుల్తానాబాద్: మండలంలోని రేగడిమద్దికుంటలో పాతకక్షలతో దాడి జరిగి వ్యక్తి మృతిచెందాడు. పోలీసుల కథనం ప్రకారం గొల్లపల్లికి చెందిన బొడ్డు కొమురయ్యకు అదే గ్రామానికి చెందిన తమ్మళ్ల కొమురయ్య మధ్య వారి పిల్లల విషయంలో గొడవలు జరిగి పెద్దవయ్యాయి. 18న రాత్రి మృతుడు బొడ్డుకొమురయ్య అనుకోకుండా తమ్మళ్ల కొమురయ్య ఇంటి వద్ద నుంచి వెళ్తుండగా బొడ్డుకొ మురయ్యపై కర్రతో దాడి చేయగా తలకు తీవ్రగాయమైంది. వెంటనే కుటుంబసభ్యులు హైదరాబాద్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందతూ కొము రయ్య(60)ఆదివారం మృతిచెందాడు. మృతుని కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు తమ్మళ్ల కొమురయ్యతోపాటు మరో ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

తల్లి మందలించిందని ఇంటర్ విద్యార్థి ఆత్మహత్యాయత్నం

గొల్లపల్లి : గొల్లపల్లి మండలం లొత్తునూర్ గ్రామంలో బెత్తపు రాణి (16) అనే ఇంటర్ విద్యార్థిని తల్లి కళాశాలకు వెళ్లమని మందలించినందుకు క్రిమి సంహారక మందు తాగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన బెత్తపు యశోధ-శ్రీనివాస్ దంపతుల పెద్ద కూతురైన రాణి జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతోంది. అయితే ఇటీవల కొంతకాలంగా కళాశాలకు వెళ్లకుండా ఇంటివద్దే ఉంటుంది. ఈ క్రమంలో తల్లి కళాశాలకు ఎందుకు వెళ్లడం లేదని మందలించింది. దీంతో క్షణికావేశానికిలోనైన విద్యార్థిని పురుగుల మందు అపస్మారక స్థితిలోకి వెళ్లగా గమనించిన కుటుంబ సభ్యులు వైద్య చికిత్సల నిమిత్తం జగిత్యాల జిల్లా ప్రధానాసుపత్రికి తరలించి వైద్యరకిత్సలు చేయిస్తున్నారు.

29న క్రీడా పోటీలు

కరీంనగర్ స్పోర్ట్స్: 29న జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలోని పాఠశాల విద్యార్థులకు, ఉపాధ్యాయులకు క్రీడా పోటీలను నిర్వహించాలని జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం(టీఎస్) తీర్మానించింది.

ఆదివారం స్థానిక అంబేద్కర్ స్టేడియంలో జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి హాజరైన ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి ఆర్ నర్సయ్య మాట్లాడుతూ పాఠశాలలో క్రీడా నిర్వహణకు క్రీడా రుసుం పెంపొందించుటకు జిల్లా విద్యాధికారి ద్వారా కృషి చేస్తానన్నారు. సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు మాట్లాడుతూ క్రీడా దినోత్సవాన్ని ప్రతి పాఠశాల్లో విధిగా నిర్వహించి క్రీడాకారులలో క్రీడా స్ఫూర్తిని నింపాలన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర బాధ్యులు జి లక్ష్మన్, సిహెచ్ సంపత్‌రావు, కె కృష్ణ, సమ్మిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు బేడీలు వేసినందుకే కేసీఆర్‌కు అవార్డు

● సీఎల్పీ ఉపనేత టి.జీవన్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న జీవన్ రెడ్డి

ఆంధ్రజ్యోతి, జగిత్యాల : ఖమ్మం జిల్లాలో రైతులకు బేడీలు వేసినందుకే తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు అవార్డు లభించిందని సీఎల్పీ ఉపనేత, జగిత్యాల ఎమ్మెల్యే టి.జీవన్ రెడ్డి ఆరోపించారు. జగిత్యాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రాజెక్ట్‌ల నిర్మాణం వల్ల తాము నష్టపోతున్నామని, రైతులు ఆందోళన చేస్తే కేసులు పెట్టడమే కాకుండా బేడీలు వేసి జైలుకు పంపిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఉందన్నారు. ఆయనకు అవార్డు రావడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుందని పేర్కొన్నారు. పంట ఉత్పత్తులకు గిట్టుబాటు ధర రాని యెడల కనీస మద్ధతు ధరను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వాలు కొంత బోనస్‌ను అందిస్తాయన్నారు. మన ముఖ్యమంత్రి కేంద్రంపైనే నెపం మోపి తప్పించుకున్నాడని అన్నారు. వరిధాన్యానికి క్వింటాల్‌కు రూ.3 వేలు, పసుపు, మిర్చి పంటలకు రూ.10 వేలు ఉండాలని, కేసీఆరే కేంద్రానికి నివేదికలు పంపారని అన్నారు. గిట్టుబాటు ధర రాకపోవడంతో రైతులు పంటలు తగులబెట్టుకున్నప్పటికీ ఒక్క రూపాయి కూడా బోనస్ ఇవ్వలేదని, ఆరోపించారు. రుణమాఫీ అనేది దేశంలో మొదటిసారి కాదని, ఎప్పుడైనా ఏక మొత్తంలోనే రుణామాఫీ జరిగిందని, కేసీఆర్ విడతలవారీ రుణమాఫీ వల్ల వడ్డీలకే ఆ డబ్బుల సరిపోయాయని అన్నారు. ఖరీఫ్ ప్రారం భమైన రెండున్నర మాసాలు గడిచిందని, ప్రభుత్వం ఎందుకు దృష్టి పెట్టడం లేదన్నారు. ఏ రాష్ట్రంలోనైనా ఖరీఫ్, రబీకి ముందు ముఖ్యమంత్రి స్వయంగా ఎస్ ఎల్‌బీసీ సమావేశాలు ఏర్పాటు చేసి బ్యాంకర్లకు టార్గెట్‌లు పెట్టడంతో పాటు వారికి విశ్వాసం కలిగిస్తారని, మన ముఖ్యమంత్రి ఇప్పటివరకు ఎల్‌బీసీ సమావేశాలకు హాజరు కాలేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్ధతు ధర రైతులకు గిట్టుబాటు కావడం లేదని, అవార్డు పొందిన సీఎం కేంద్రంపై ఒత్తిడి తెచ్చి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని అన్నారు. రైతులను ఆదుకునేందుకు పార్టీల కతీతంగా కృషి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో బల్దియా చైర్ పర్సన్ టి. విజయలక్ష్మి, మాజీ చైర్మన్ గిరి నాగభూషణం, వైస్ చైర్మన్ సిరాజొద్దీన్ మన్సూర్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బండ శంకర్, మండల పరిషత్ ఉపా .ధ్యక్షుడు గంగం మహేష్, కౌన్సిలర్లు కోర్టు శ్రీను, పుప్పాల అశోక్ కుమార్, రజనీకాంత్, ముఖేష్ కన్నా, రఘువీర్ గౌడ్, రియాజ్, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

పెళ్లి రోజునే.. తిరిగిరాని లోకాలకు

● పురుగుల మందు తాగి వివాహిత ఆత్మహత్య

వేములవాడ టౌన్ : వరకట్న వేదింపులకు ఓ అబల బలైంది. కన్న బిడ్డను వేరే ఊరికిచ్చి పెళ్లి చేయలేక కళ్ల ముందే వుండాలనే ఆశతో కన్న కూతురిని సోంత ఊరిలోనే ఓ అబ్బాయితో గడిచిన సంత్సరం పెళ్లి చేసారు. వరకట్న వేదింపులకు భరించలేక సరిగ్గా వాళ్ల పెళ్లి రోజున్నే పురగుల మందు తాగి తిరిగిరాని లోకాలుకు వెళ్లిపోయింది. గ్రామస్థులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వేములవాడ మండలం శాత్రాజుపల్లి గ్రామానికి చెందిన గుడిసే లింగయ్య కనుకమ్మ దంపతుల కూతురు ఆశ్విని (26)ను అదే గ్రామానికి చెందిన కొల్లపూర్ రాజయ్య బుచ్చవ్వ దంపతుల కూమారుడు రవి కుమార్‌కు రూ. 3 లక్షల కట్నం ఇచ్చి గడిచిన సంవత్సరం ఆగస్టు 19వ తేదిన వివాహం చేసారు. ఇస్తామన్నా రూ. 3 లక్షల వరకట్నం ముట్టిన ప్పటికి అదనపు వరకట్నం కోసం తరచు రవి వేదిస్తు కోడుతుండేవాడని, రవి కుమార్‌తో పాటు అత్త మామాలు కూడా అధిక వరకట్నం తీసుకురావాలని వేధించేవారిని స్థానికులు తెలిపారు. దీంతో తమ సమస్యను కన్న తల్లి దండ్రుకు చేప్పుకోలేక చేసేదేమిలేక శనివారం ఇంట్లో ఎవరు లేని సమయంలో పురుగుల మందు తాగి ఆత్మహాత్యకు ప్రయత్నించింది. దీంతో గమనించిన స్థానికులు కుటుంబ సభ్యులు కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. కాగా చికిత్స పోందుతు శనివారం మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలు మృతదేహాన్ని డీఎస్పీ అవదాని చంద్రశేఖర్, టౌన్ సిఐ శ్రీనివాస్, ఎస్ఐ షేఫి పరిశీలించి మృతురాలు తండ్రి లింగయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు భర్త, అత్త, మామ, ఇద్దరు ఆడపడుచులు, మరిదిపై వరకట్న వేదింపుల కేసు నమోదు చేసి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతదేహాన్ని కరీంనగర్ తహసీల్దార్‌తో శవపంచానామ చేయించి కేసు పరిశీన చేస్తున్నట్లు డీఎస్పీ చంద్రశేఖర్ తెలిపారు.

26న సబ్ జూనియర్స్ జూడో జట్టు ఎంపిక పోటీలు

కరీంనగర్ స్పోర్ట్స్: జిల్లా జూడో సంఘం ఆధ్వర్యంలో 26న నగరంలోని మంకమ్మతో టలోని సాయిమానేరు పాఠశాలలో కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల జిల్లాలకు సబ్‌జూనియర్స్ బాలబాలికల జూడో జట్టు ఎంపిక పోటీలను నిర్వహించనున్నట్లు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కడారు అనంతరెడ్డి, గసిరెడ్డి జనార్ధన్ రెడ్డిలు తెలి పారు. అండర్-11 నుంచి అండర్-15 వయస్సు మధ్య క్రీడాకారులు అర్హులని పేర్కొన్నారు.

25 కేజీలలోపు నుంచి 55 కేజీలలోపు విభాగంలో బాలబాలికలకు వేర్వేరుగా పోటీ లను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిలా స్థాయిలో రాణించిన క్రీడాకారులు సెప్టెంబర్ 1 నుంచి 3 వరకు పెద్దపల్లి జిల్లాలోని సుల్తానాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఆసక్తిగల క్రీడా కారులు వయస్సు ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డులతో ఉదయం 11 గంటలకు సాయి మానేరు పాఠశాలలో రిపోర్టు చేయాలని, ఇతర వివరాలకు 9949830494 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

డెంగ్యూ వ్యాధి లక్షణాలతో వ్యక్తి మృతి

జమ్మికుంట రూరల్: మండలంలోని మచినపెల్లి గ్రామానికి చెందిన రోమాల సతీష్ (25) డెంగ్యూ వ్యాధి లక్షణాలతో మృతి చెందినట్లు గ్రామస్థులు తెలిపారు. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం మృతుడు పట్టణంలో హమాలీ పనిచేసేవాడు. గత 15 రోజుల క్రితం జ్వరం రాగా పట్టణంలోని ఓ ప్రైవేట్ హస్పిటల్‌లో చికిత్స తీసుకొని జ్వరం తగ్గకపోవడంతో హైద్రాబాద్‌లోని గాంధీ అస్పత్రిలో వారం రోజులుగా చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందినట్లు వారు పేర్కొన్నారు.

పత్తి మందు పిచికారి చేస్తూ వ్యక్తి మృతి

జమ్మికుంట రూరల్: మండలలోని కోరెపెల్లి గ్రామానికి చెందిన బౌతు యాదగిరి (45) పత్తి మందు కొడుతూ మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు. గ్రామస్థులు, కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం మృతుడు ఆదివారం ఉదయం పత్తి చేనుకు మందు పిచికారి చేస్తున్న సమయంలో తీవ్ర అస్వస్తతకు గురయ్యాడు.

గమనించిన కుటుంబీకులు హాస్పిటల్‌కు తరలిస్తున్న సమయంలో మార్గ మధ్యలో మృతి చెందాడు. మృతునికి భార్య భాగ్యలక్ష్మీ, ఇద్దరు పిల్లలున్నారు.

వృద్ధురాలి దారుణ హత్య



హత్యకు గురైన స్థలాన్ని పరిశీలిస్తున్న డీఎస్పీ సీఐ

కొడిమ్యాల : మండలంలోని తిర్మాలాపూర్ అనుబంధ గ్రామమైన దమ్మయ్యపేట గ్రామానికి చెందిన బొజ్జె రాజమల్లవ్వ(70) వృద్ధురాలిని గుర్తతెలియని వ్యక్తులు హత్య చేశారు. మంచంలో పడుకొని ఉన్న రాజమల్లవ్వ మెడపై ఆయుదంతో గుర్తు తెలియని వారు హత్య చేసినట్లు పోలీసులు తెలిపారు. మృతురాలికి ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారని, గ్రామస్థులు పోలీసులు తెలిపారు. హత్య సంఘటన స్థలాన్ని జగిత్యాల డీఎస్పీ కర్ణాకర్ పరిశీలించారు. మృతురాలి కూతురు తుపాకుల లక్ష్మీ పిర్యాదు మేరకు మల్యాల సీఐ కృపాకర్ ఆధ్వర్యంలో కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నమని ఎస్సై కిరణ్‌కుమార్ తెలిపారు.

ఆకతాయిపై కేసు నమోదు

ఓదెల: మండలంలోని పొత్కపల్లికి చెందిన సుస్మిత అనే వివాహిత పట్ల ఫోన్‌లో వేధింపులకు గురిచేస్తున్న పర్లపల్లి రమేష్‌పై కేసు నమోదు చేసినట్లు పొత్కపల్లి ఏఎస్ఐ ప్రసాద్‌రావు తెలిపారు. మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆమె తల్లిగారి గ్రామమైన వీణవంక మండలం కనపర్తికి చెందిన పర్లపల్లి రమేస్ తన స్మార్ట్ ఫోన్‌ద్వారా సుస్మిత వాట్సప్‌కు అలాగే భర్త రంజిత్ వాటప్స్‌కు అసభ్యమేసేజ్‌లు చేస్తూ భార్యభర్తలను వేధింపులకు గురిచేస్తున్నాడని తెలిపారు. ఈ మేరు బాధితురాలి ఫిర్యాదు మేరకు రమేష్‌పై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

చలో ఢిల్లీకి తరలిన టీజేఏసీ నాయకులు

సిరిసిల్ల టౌన్ : దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద జరిగే ధర్నాకు రాజన్న సిరిసిల్ల జిల్లా నుంచి తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు ఆదివారం ఢిల్లీకి తరలివెళ్లారు. హైదారాబాద్‌లోని ఇందిరాపార్క్ ధర్నా చౌక్‌ను ఎత్తివేయడాన్ని నిరిసిస్తూ, దళితులపై దాడులకు నిరసనగా ప్రొఫెసర్ కోదండరాం నాయకత్వంలో జరిగే ధర్నాకు జిల్లా కన్వీనర్ బియ్యాంకర్ శ్రీనివాస్, జిల్లా కో ఆర్డినేటర్ కోడం శ్రీనివాస్, మండల కన్వీనర్ మ్యాన చంద్రశేఖర్ తదితరులు తరలివెళ్లారు. ఢిల్లీలో మూడు రోజుల పాటు జరిగే ధర్నాలో వీరు పాల్గొంటారు.

'డబుల్' పంచాయితీ...

● ఇళ్ల నిర్మాణాల వద్ద దళితుల ఆందోళన

ఎల్లారెడ్డిపేట : ఎన్నో ఏళ్ల క్రితం పేద దళితులకు సర్కారు ఇచ్చిన భూమిని తిరిగి లాక్కొని మా స్థలంలో రెండు గదుల ఇల్లు నిర్మించి పేద కుటుంబాల పొట్ట కొడుతారా అంటూ ప్రజాప్రతినిధులు, అధికారుల తీరుపై గొల్లపల్లి దళితులు ఆదివారం నిరసన వ్యక్తం చేస్తూ ఆందోళనకు దిగారు. బాధిత కుటుంబాల కథనం ప్రకారం 1961లో ఎల్లారెడ్డిపేట శివారులోని 126/2 సర్వే నెంబర్‌లోని 3-02 ఎకరాల భూమిని గొల్లపల్లికి చెందిన ఐదుగురు నిరుపేద దళితులకు కొన్ని గుంటల చొప్పున పట్టాలిచ్చారు. అప్పటి నుంచి ఆ స్థలం వారి ఆధీనంలోనే ఉంది. ఇప్పటివరకూ వారి వారసులు 15 కుటుంబాలు ఆ భూమిపై హక్కుదారులై ఉన్నారు. క్రయవిక్రయాలు జరిగాయని పక్కా సమాచారంతో అట్టి భూమిని ప్రభుత్వం 2012లో స్వా .దీనం చేసుకుంది. ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న స్థలంలో డబుల్ బెడ్‌రూంల ఇళ్ల నిర్మాణానికి ఆ స్థలాన్ని కేటాయించారు. ఎల్లారెడ్డిపేటకు చెందిన వంద మందికి ఇందులో డబుల్ బెడ్‌రూం ఇళ్లను నిర్మించేందుకు లబ్ధిదారులను సైతం ఎంపిక చే శారు. నాలుగేళ్లుగా వివాదాస్పదంగా ఉన్న భూమిలో నాలుగు రోజుల క్రితం సిరిసిల్ల ఆర్డీవో పాండురంగ, స్థానిక ప్రజాప్రతినిధులు కలిసి ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ చేశారు. మూడు రోజులుగా వివాదం అంతర్గతంగా జరుగుతుంది. చివరకు ఈ వివాదం తారస్థాయికి చేరడంతో భూమి పూజ చేసిన స్థలానికి పట్టాలు పొందిన 15 దళిత కుటుంబాలు మహిళలతో కలిసి పనులను నిలుపుదల చేస్తూ ఆందోళనకు దిగారు. 40ఏళ్ల క్రితం సర్కార్ మాకు భూమి ఇచ్చిందని దీనిపై మాకే సర్వహక్కులు ఉన్నాయని ఎట్టి పరిస్థితుల్లోనూ ఇక్కడ రెండు గదుల ఇళ్లు నిర్మించరాదని స్పష్టం చేశారు. దళితులకు ఇచ్చిన భూములు తిరిగి లాక్కోవటమేమిటని ప్రశ్నించారు. పనులు జరుగకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు. సమాచారం అందుకున్న జడ్పీటీసీ తోట ఆగయ్య ఇతర ప్రజాప్రతినిధులు సంఘటనా స్థలానికి చేరుకుని న్యాయం చేస్తామని హామీ ఇచ్చి వారితో చర్చలు జరిపారు. మా భూమిని లాక్కొని అన్యాయం చేస్తే ఊరుకునేది లేదని బాధితులు అందె బాబయ్య, సత్తయ్య, మహిళలు స్పష్టం చేశారు.


సిరిసిల్లలో కేసీఆర్, కేటీఆర్‌ల చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

ఆ భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది
- తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డి

2012లోనే ఈ భూమిని ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకుంది. క్రయవిక్రయాలు జరిగినట్లు పూర్తి స్థాయి ఆధారాలు ఉన్నందున అప్పటి తహసీల్దార్ సుమ నేతృత్వంలో స్వాధీనం చేసుకుని పట్టాలు రద్దు చేశారు. ఏడాది క్రితమే ఈ స్థలాన్ని డబుల్ బెడ్‌రూంల ఇళ్ల నిర్మాణాలకు కేటాయించింది.

అక్షరాస్యతతోనే అభివృద్ధి సాధ్యం


పరీక్షలు రాస్తున్న వృద్ధులు

ఇల్లంతకుంట : అక్షరాస్యతతోనే అభివృద్ధి సాధ్యపడుతుందని ఎంపీడీవో సంధ్యారాణి పేర్కొన్నారు. సాక్షరభారత్ ఆధ్వర్యంలో మండలంలోని ఆదివారం జరిగిన ఎన్ఐఓఎస్ పరీక్షలను ఎంపీడీవో పరిశీలించారు. మండలంలో 300 మంది అర్హులు ఉండగా 247 మంది పరీక్షలకు హాజరయ్యారని అన్నారు. పరీక్షలకు హాజరుకాని వారికి మరో విడుత పరీక్షలను నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ దేవేందర్‌తో పాటు ప్రేరకులు పాల్గొన్నారు.

● ప్రశాంతంగా ఎన్ఐవోఎస్ పరీక్షలు

ముస్తాబాద్ : మండలంలో 15 సంవత్సరాలు దాటిన యువతీ యువకులకు నేషనల్ లిటరసీ మిషన్ అథారిటీ వారు ఎన్ఐవోఎస్ ఆధ్వర్యంలో సాక్షరభారత్ అభ్యసకులకు ఆదివారం నిర్వహించిన పరీక్షలు ప్రశాంతంగా ముగిసింది. నూతన అక్షరాస్యులు, బడిమానేసినవారికి, గత ఎన్ఐవోఎస్ పరీక్షల్లో సీ గ్రేడు వచ్చినవారు దాదాపు 170 మందికి పరీక్షలు నిర్వహించారు. 19 మంది పురుషులు , 151 మంది మహిళలు పరీక్షల్లో పాల్గొన్నారు. పరీక్షలను జడ్పీ కోఆప్షన్ మెంబర్ ఎండీ సర్వర్‌పాషా, సర్పంచ్ నల్ల నర్సయ్య, ఎంపీటీసీ జంగం సిద్దయ్య, బాలయ్య, సందుపట్ల అంజిరెడ్డి, కంచం నర్సింలు, ఎంసీవో శ్రీనివాస్, వీసీవో దేవికలు పర్యవేక్షించారు.

రోడ్డుపై నాట్లు వేసి బీజేపీ నాయకుల నిరసన


నాట్లు వేసి నిరసన తెలుపుతున్న నాయకులు

ఇల్లంతకుంట : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయానికి పోయే రోడ్డు బురదమయంగా ఉ ందని పేర్కొంటూ బీజేపీ నాయకులు ఆదివారం రోడ్డుపై నాట్లు వేసి నిరసన వ్యక్తం చేశా రు. ఈ సందర్భంగా జిల్లా నాయకుడు మ్యాకల మల్లేశం మాట్లాడుతూ ప్రభుత్వం వాడవాడలా సీసీ రోడ్డు నిర్మిస్తామని ప్రకటనలు చేస్తోంది కానీ హామీలు అమలు కావడం లేదని అన్నారు. రోడ్డన్ని చిన్నపాటి వర్షానికే నడవడానికి వీలులేకుండా పోతోందన్నారు. తహసీల్దార్ కార్యాలయానికి వెల్లాలంటే బురదలో నుంచి పోవలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మీడియాసెల్ ఇన్‌చార్జి దయ్యాల సురేష్, పట్టణశాఖ అధ్యక్షుడు కట్ట శ్రీనివాస్, దోనుపాటి సంపత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'పొన్నం దీక్షతోనే నర్సింగ్ కళాశాల మంజూరు'

ముస్తాబాద్ : మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ దీక్షతోనే సిరిసిల్లాకు నర్సింగ్ కళాశాల మంజూరు చేశారని కేకే యువసేన జిల్లా అధ్యక్షుడు అరుట్ల మహేశ్‌రెడ్డి పేర్కొన్నారు. ముస్తాబాద్‌లో ఆదివారం మాట్లాడుతూ కేసీఆర్ ఇచ్చిన మాటకు కట్టుబడి మెడికల్ కళాశాలను మంజూరు చేయమని డిమాండ్ చేస్తూ చేపట్టిన దీక్షకు మద్దతుగా సిరిసిల్ల నుంచి కేకే యువసేన నాయకులు పెద్దఎత్తున తరలివెళ్లారని అన్నారు.

తెలంగాణ అభివృద్ధిని దేశ ప్రజలు గమనిస్తున్నారు

● సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌ల చిత్రపటానికి క్షీరాభిషేకం


కేసీఆర్, కేటీఆర్‌ల చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

సిరిసిల్ల టౌన్ : తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిని దేశ ప్రజలు గమనిస్తున్నారని టీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ తిప్పవరం అనిల్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో రూ. 36.45 కోట్లతో బీఎస్సీ నర్సింగ్ కళాశాలను ప్రభుత్వం మంజూరు చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ ఆదివారం సిరిసిల్ల పట్టణం కొత్తబస్టాండ్ తెలంగాణ తల్లి విగ్రహం వద్ద టీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు, ఐటీ, పురపాలక శాఖ మంత్రి కే తారకరామారావుల చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడ జరగని అభివృద్ధి తెలంగాణ రాష్ట్రంలో జరుగుతోందని అన్నారు.

ప్రతి పక్షాలకు విమర్శించే అవకాశం ఇవ్వకుండా అన్ని రంగాలలో రా ష్ట్రాన్ని టీఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి చేస్తోందన్నారు. త్వరలో కేజీ నుంచి పీజీ వరకు పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించడానికి ప్రణాళికను సిద్ధం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్వీ తంగళ్ళపల్లి మండల అధ్యక్షుడు నరిశెట్టి ప్రభుదేవా, పట్టణ మాజీ అధ్యక్షుడు షేక్ సికింధర్, చందు, భాను, ప్రశాంత్, పవన్, ఆశీష్, నిహార్, తదితరులు పాల్గొన్నారు.

రైతు నాయకుడు కేసీఆర్

● జడ్పీ కోఆప్షన్ మెంబర్ ఎండీ సర్వర్‌పాషా


మాట్లాడుతున్న సర్వర్‌పాషా

ముస్తాబాద్ : తెలంగాణా ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుబాంధవుడు అని ముస్తాబాద్ మండల జడ్పీ కోఆప్షన్ మెంబర్ ఎండీ సర్వర్‌పాషా పేర్కొన్నారు. సీఎం కేసీఆర్‌కు అగ్రికల్చర్ లీడర్‌షిప్ అవార్డును దక్కడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పం చ్ నల్ల నర్సయ్య, ఎంపీటీసీ జంగం సిద్దయ్య, సందుపట్ల అంజిరెడ్డి, మట్ట రాజిరెడ్డి, సంతోష్‌రావు, దొరగొల్ల బాలయ్య, కంచం నర్సింలు, నర్సింహరెడ్డి, అన్వర్‌పాసా, మెంగని మహేందర్, భరత్, సజ్జు, శంకర్‌మెంగని మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

నేతన్నలకు చేతినిండా పని...

● బతుకునిచ్చిన బతుకమ్మ చీరలు
● మున్సిపల్ చైర్‌పర్సన్ సామల పావని

ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల : తెలంగాణ సర్కారు నేతన్నలకు చేతినిండా పని కల్పించడమే కాకుండా, ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ పరిపాలన, ముందుచూపుతో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ అభివృద్ధి వైపు ఆడుగులు వేస్తోందని సిరిసిల్ల మున్సిపల్ చైర్‌పర్సన్ సామల పావని, వైస్ ఛైర్మన్ తవుటు కనకయ్యలు అన్నారు. ఆదివారం సిరిసిల్లలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సిరిసిల్ల నేత కార్మికులు పనులు లేక పస్తులతో కాలం వెల్లదీసిన రోజులు పోయాయని ప్రభుత్వం బట్ట ఉత్పత్తికి అవకాశం కల్పించడంతో కార్మికులు రూ. 15 వేల నుంచి 20 వేల వరకు వేతనాలు పొందుతున్నారని తెలపారు. ఆర్వీఎం నుంచి బతుకమ్మ చీరల వరకు రూ. 225 కోట్లు బట్ట ఉత్పత్తికి ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్‌లు అవకాశం కల్పించారని అన్నారు. దీంతో పాటు సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలో కార్మికులు యజమానులుగా మార్చేందుకు వీలుగా ఉచితంగా వర్క్‌షెడ్, 50 శాతం రాయితీతో నాలుగు మరమగ్గాలను అందించడానికి పూనుకున్నారు. మండెపల్లిలో 84 ఎకరాల స్థలాన్ని కూడా కేటాయించారని అన్నారు. పవర్‌లూం, నేత కుటుంబాల్లోని మహిళలలకు కూడా ఉపాధి అవకాశాలను కల్పించడానికి సర్ధాపూర్ వద్ద 60 ఎకరాల స్థలంలో రూ. 30 కోట్ల వ్యయంతో అపెరల్ పార్కు ఏర్పాటు చేసి గార్మెంట్ రంగంలో 6 వేల మందికి ఉపాధి కల్పించనుండడంపై హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రకటించిన టెక్స్‌టైల్ పాలసీ కూడా సిరిసిల్లకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. వస్త్ర పరిశ్రమ అభివృద్ధితో పాటు సిరిసిల్లను అన్నిరంగాల్లో అభివృద్ధి చేయడానికి మంత్రి కేటీఆర్ నిధులను అందిస్తున్నారని, రూ. 100 కోట్లతో సిరిసిల్ల పట్టణ సుందరీకరణ జరుగుతుందని అన్నారు. వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల భవనాలను ప్రారంభించారని దీంతో పాటు బీఎస్సీ నర్సింగ్ కళాశాల, వ్యవసాయ కళాశాలలను కూడా మంజూరు చేయించారని అన్నారు. సిరిసిల్ల జిల్లా అసుపత్రిలో డయాలసిస్, బ్లడ్ బ్యాంక్, ఐసీయూలను ప్రారంభించబోతున్నారని, మాతా శిశు సంరక్షణ కేంద్రం కూడా మంజూరు లభించిందని పేర్కొన్నారు.


మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్

పైపులైన్ల పనులను పరిశీలించిన చైర్‌పర్సన్

సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో జరుగుతున్న మిషన్ భగీరథ పనులను ఆదివారం మున్సిపల్ చైర్‌పర్సన్ సామల పావని పరిశీలించారు. వివిధ వార్డుల్లో జరుగుతున్న పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు.

'తెలంగాణ విమోచన దినం' అధికారికంగా నిర్వహించాలి'

వేములవాడ: సెప్టెంబర్ 17వ తేదీన తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆది శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నిజాం నుంచి సెప్టెంబర్ 17న తెలంగాణ విముక్తి పొందిందని, ఈ సందర్భాన్ని పురస్కరించుకొని తెలంగాణ విమోచన దినోత్సవాన్ని టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరారు.

శ్రీలక్ష్మీనర్సింహస్వామి ఆలయ హుండీ లెక్కింపు

రుద్రంగి: మండల కేంద్రంలో ప్రహ్లాద పర్వతంపై వెలసిన శ్రీలక్ష్మీనర్సింహస్వామి హుండీని ఆదివారం లెక్కించారు. ఈ సందర్భంగా 5 తులాల వెండి, రూ. 1,34,455ల ఆదాయం వచ్చినట్లు ఆలయ కమిటీ చైర్మన్ పిప్పరి మోహన్, ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

'మొక్కలను సంరక్షించాలి'


మొక్కలు నాటుతున్న ఎస్ఐ సురేందర్‌రెడ్డి

బోయినపల్లి: హరితహారంలో భాగంగా నాటిన మొక్కలను సంరక్షించడంలో ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బోయినపల్లి ఎస్ఐ సురేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని జగ్గారావుపల్లిలో హరితహారంలో భాగంగా మొక్కలు నాటారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషి ఎనలేనిదని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంగ్రటి శ్రీనివాస్, వేములవాడ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహంకాళి నగేశ్ తదితరులు పాల్గొన్నారు.

'ఎల్లంపల్లి నీటితో బోయినపల్లి చెరువును నింపాలి'


మేడిపల్లి సత్యంకు పూలమాల వేస్తున్న మండల టీడీపీ అధ్యక్షుడు

బోయినపల్లి: ఎల్లంపల్లి నీటితో బోయినపల్లి మండలంలోని చెరువును నింపాలని తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జంగం అంజయ్య అన్నారు. చొప్పదండి నియోజకవర్గంలోని చెరువులను ఎల్లంపల్లి నీటితో నింపాలని టీడీపీ నియోజకవర్గం ఇన్‌చార్జి మేడిపల్లి సత్యం చేస్తున్న పాదయాత్రకు బోయినపల్లి మండల నాయకులు సంఘీభావం తెలిపారు. మేడిపల్లి సత్యం కొడిమ్యాల మండలం పోతారం చెరువు నుంచి జగిత్యాల కలెక్టరేట్ వరకు చేపట్టే పాదయాత్రను ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి టీడీపీ నాయకులు మాడిశెట్టి జనార్దన్, ముశ్కం లక్ష్మణ్, జంగం నరహరి, బచ్చు అశోక్ తదితరులు తరలివెళ్లారు.

మల్కపేట పద్మశాలి సంఘ కార్యవర్గం


మల్కపేట పద్మశాలి సంఘం అధ్యక్షకార్యదర్శులు

కోనరావుపేట: మండలంలోని మల్కపేట పద్మశాలి సంఘం కార్యవర్గ ఎన్నిక ఆదివారం నిర్వహించినట్లు మండల అధ్యక్షుడు తవుటం వెంకటేశ్ ఆదివారం తెలిపారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా ఓగ్గు రామలింగం, ఉపాధ్మక్షుడిగా ఓగ్గు సురేందర్, ప్రధాన కార్యదర్శిగా ఓగ్గు రాజు, కోశాధికారిగా ఓగ్గు ప్రభాకర్, కార్యదర్శి మామిడాల శేశికాంత్, సలహాదారులుగా కారంపురి శ్రీనివాస్, ఓగ్గు మల్లేశంలను ఎన్నుకున్నట్లు తెలిపారు.

చందుర్తి: మండలంలోని జోగాపూర్ పద్మశాలి గ్రామశాఖ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. గ్రామశాఖ పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా మద్దిరాల రాములు, గౌరవ అధ్యక్షుడిగా గాజుల రత్నం, ఉపాధ్యక్షుడిగా మద్దిరాల కిషన్, కార్యదర్శిగా మద్దిరాల కైలాసం, కోశాధికారిగా వేముల శ్రీనివాస్‌లను ఎన్నుకున్నట్లు సంఘ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుల సంఘం నాయకులు బిళ్ల నరేశ్, వాసం ఆనందం, బైరి రాములు తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్ గాంధీ ఆశయాలతో ముందుకు సాగాలి

ఏఎంసీ మాజీ చైర్మన్ ఏనుగు మనోహర్‌రెడ్డి

వేములవాడ టౌన్: మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ ఆశయాలతో కాంగ్రెస్ కార్యకర్తలు ముందుకు వెళ్లాలని వేమలవాడ ఏఎంసీ మాజీ చైర్మన్ ఏనుగు మనోహర్‌రెడ్డి అన్నారు. వేములవాడ మండలం తిప్పాపూర్ గ్రామంలోని రాజీవ్ గాంధీ విగ్రహానికి ఆదివారం పూలమలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మనోహరెడ్డి మాట్లాడుతూ భారతదేశానికి మాజీ ప్రదానిగా రాజీవ్ గాంధీ చేసిన సేవలు ఎనలేనివని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే దేశాభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. రాబోయే 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రాబోయే ఎన్నికల్లో విజయం కోసం సైనికుల్లా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ నియోజకవర్గ ఇన్‌చార్జి ముడికే చంద్రశేఖర్, మండల అధ్యక్షుడు ఎర్రం రాజు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు గుడిసే సదానందం, బీసీ సెల్ మండల అధ్యక్షుడు చిలువేరి శ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సాగరం వెంకటస్వామి, మహిళ మండల అధ్యక్షురాలు ఎలిజబెత్, జిల్లా అధికార ప్రతినిధి చిలుక రమేష్, నాగుల విష్ణు ప్రసాద్, నాయకులు జింక వేణు, పెద్ది నవీన్, సోమినేని బాలు, ముత్త మహేష్, నరాల శేఖర్, కంకణాల క్రాంతికుమార్, సోమినేని బాలు, కాశ శ్రీనివాస్, మహ్మద్ రఫీ, దోంతుల మల్లారెడ్డి, ఆకుల శ్రీనివాస్, రాఘవరెడ్డి, వెంకట్ రెడ్డి, వేముల నాగరాజు, పోతు అనిల్ కుమార్, పాత సత్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమల వేస్తున్న మనోహర్‌రెడ్డి


కోనరావుపేటలో రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న కాంగ్రెస్ నాయకులు


రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న నాగం కుమార్

కోనరావుపేటలో..

కోనరావుపేట: మండల కేంద్రంలో రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ మడల అధ్యక్షుడు చేపూరి గంగాధర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి పండ్లు, స్వీట్లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో గోట్టే లక్ష్మణ్ లింబయ్య, నందుగౌడ్, ప్రకాశ్, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

బోయినపల్లిలో..

బోయినపల్లి: మండల కేంద్రంలో రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు కేక్ కట్ చేశారు. అనంతరం కేక్‌తో పాటు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు, సర్పంచ్ సంబ లక్ష్మీరాజం, మండల ఉపాధ్యక్షుడు చింతలపల్లి వెంకట్‌రెడ్డి, నాయకులు బత్తుల మహేందర్‌యాదవ్, రాజుకుమార్, బాబు, కవ్వంపల్లి రాములు తదితరులు పాల్గొన్నారు.

చందుర్తిలో..

చందుర్తి: మండల కేంద్రంలో రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేములవాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నాగం కుమార్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. అనంతరం రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆసుపత్రిలో రోగులకు పండ్లను, స్వీట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షురాలు ముస్కు పద్మ, నాయకులు చిలుక త్రిభువన్, ఇందూరి మధు, రాంరెడ్డి, అవారి రమేశ్, అంచ రాంరెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.

చలో ఢిల్లీ మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణ


పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

రుద్రంగి: మండల కేంద్రంలోని ఇందిరాచౌక్‌లో తెలంగాణ మాల మహానాడు చందుర్తి మండల ఉమ్మడి అధ్యక్షుడు నీరటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో దళిత గిరిజన, మైనార్టీలపై జరుగుతున్న దాడులకు నిరసనగా చలో ఢిల్లీ మహాధర్నా పోస్టర్‌ను ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళిత గిరిజన, మైనార్టీలపై జరుగుతున్న దాడులకు నిరసనగా ఢిల్లీలో జంతర్‌మంతర్ వద్ద మాలమహానాడు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహాధర్నాకు రుద్రంగి మండల కేంద్రం నుంచి భారీగా తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోకన్వీనర్ బత్తుల కమలాకర్, ప్రధాన కార్యదర్శి లక్ష్మిరాజం, తలారి చిన్ననర్సయ్య, పొక్కిలి కొండయ్య, శంకరయ్య, రాజేందర్, శ్రీధర్, నర్సయ్య, దేవయ్య, నర్సయ్య, లక్ష్మిరాజం తదితరులు పాల్గొన్నారు.

స్వగ్రామం చేరిన మృతదేహం


గుంటి దేవయ్య (ఫైల్)

చందుర్తి: ఉపాధి కోసం దుబాయి వెళ్లి అక్కడ గుండెపోటుతో మృతి చెందిన గుంటి దేవయ్య (55) మృతదేహం స్వగ్రామమైన మండలంలోని మల్యాలకు ఆదివారం చేరుకుంది. దేవయ్య గత సంవత్సరం ఉపాధి కోసం గల్ఫ్ వెళ్లాడు. ఈ నెల 9న గదిలో ఉండగా గుండెపోటుతో మృతి చెందినట్లు తెలిపారు. మృతదేహాన్ని స్నేహితులు ఆదివారం స్వగ్రామానికి తీసుకువచ్చారు. మృతుడికి భార్య సారవ్వ, ఇద్దరు కూతుర్లు, కుమారుడు ఉన్నారు. బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని సర్పంచ్ దొంగరి భూమయ్య, ఉపసర్పంచ్ అభిలాష్ ప్రభుత్వాన్ని కోరారు.

ప్రశాంతంగా ఎన్ఐఓఎస్ పరీక్షలు

చందుర్తి: చందుర్తి, రుద్రంగి మండలాల్లో ఎన్ఐఓఎస్ ప్రశాంతంగా ముగిసినట్లు సాక్షరభారత్ మండల కోఆర్డినేటర్ అంబాటి శ్రీకాంత్ తెలిపారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ఆదివారం పరీక్షలను సాక్షరభారత్ కోఆర్డినేటర్లు, ఫీల్డ్ అసిస్టెంట్ల ఆధ్వర్యంలో నిర్వహించినట్లు తెలిపారు. నూతన అక్షరాస్యులు 170 మంది పరీక్షకు హాజరైనట్లు పేర్కొన్నారు.


పరీక్షకు హాజరైన అభ్యాసకులు

నాంపెల్లి ఆలయం వద్ద తోపులాట


ఆలయం వద్ద భక్తుల సందడి


బియ్యం ఇచ్చే వద్ద తోపులాడుకుంటున్న భక్తులు

వేములవాడ టౌన్: శ్రావణ మాసం చివరి ఆదివారం కావడంతో నాంపెల్లి గుట్టకు భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. కాగా శ్రీ లక్ష్మీనృసింహస్వామి వారిని దర్శించుకున్న అనంతరం భక్తులు బియ్యం స్వామివారికి సమర్పించడం ఆనవాయితీ. భక్తులు స్వామి వారికి సమర్పించేందుకు తెచ్చిన బియ్యం తీసుకునేందుకు ఇద్దరు మహిళలు మాత్రమే వుండటంతో తోపులాట జరిగింది. బియ్యం, నైవేద్యం సమర్పించేందుకు సుమారు గంట సమయిం పట్టింది. దీంతో భక్తులు అధికారుల తీరుపై నిరసన వ్యక్తం చేశారు.

కాళీయమర్ధనంలో భక్తుల దోపిడీ..

భక్తులు శ్రీ లక్ష్మీనృసింహస్వామిని దర్శించుకుని అనంతరం కాళీయ మర్ధనంలో వున్న ఉగ్రనరసంహస్వామిని దర్శించుకుంటారు. స్వామి విగ్రహం వద్ద నాగపాము ప్రతిమ మీద పాలు, గండ దీపంలో నూనే పోసేందుకు రూ. 20 భక్తుల వద్ద నుంచి వసూలు చేస్తున్నారు. తక్కువ ధరకు పాలు పోసేలా చర్యలు తీసుకోవాలని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

అభివృద్ధికి బాటలు..

- 1.33 కోట్లతో ఆయుష్ భవన నిర్మాణం
- 'ఆంధ్రజ్యోతి'తో ఎంపీ బి వినోద్ కుమార్

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్)

కరీంనగర్ జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించేందుకు బాటలు వేస్తున్నామని, విద్యా, వైద్య, పరిశ్రమల రంగాల ద్వారా జిల్లా ప్రగతిని సాకారం చేస్తామని ఇందుకోసం ప్రణాళికను రూపొందించడమే కాకుండా దాని అమలు దిశగా చర్యలు తీసుకుంటున్నామని కరీంనగర్ ఎంపీ బి వినోద్ కుమార్ అన్నారు. ఆదివారం ఆయన 'ఆంధ్రజ్యోతి'తో ప్రత్యేకంగా మాట్లాడుతూ నాడు తెలంగాణ ఉద్యమ సాధన కోసం ఎలా పనిచేశామో నేడు అభివృద్ధి కోసం అలాగే కృషి చేస్తున్నామని చెప్పారు. కరీంనగర్ జిల్లాను సర్వతోముఖాభివృద్ధి సాధించే దిశగా నడిపిస్తామని అన్నారు. కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహిస్తున్న ఆయుష్ కేంద్రాన్ని రాంనగర్‌లో ఉన్న పాత దూరదర్శన్ ఆవరణలోకి తరలించనున్నామని చెప్పారు. ఇక్కడ ఆయుష్ భవన నిర్మాణం కోసం 1.33 కోట్ల రూపాయలు మంజూరు చేయాలని ప్రతిపాదనలు పంపించగా ప్రస్తుతం ఫైనాన్స్ శాఖ వద్ద ఫైలు ఉందని, త్వరలోనే ఈ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తామన్నారు. కరీంనగర్ జిల్లా కేంద్ర ఆసుపత్రిలో గైనకాలజీ విభాగంలో డీఎన్‌బీ(పీజీ) కోర్సులు చేపట్టనున్నారని అన్నారు. 12 నుంచి 18 సీట్లు ఈ ఆసుపత్రికి కేటాయించేలా ప్రతిపాదనలు పంపించామని అన్నారు.

● ఐటీ పార్క్‌లో పరిశ్రమల కోసం త్వరలో అమెరికాకు

మానేరు రివర్ ఫ్రంట్ వద్ద ఐటీ టవర్ నిర్మాణం చేసి ఇంకుబేషన్ సెంటర్‌ను నెలకొల్పనున్నామని ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం 25 కోట్లతో ప్రతిపాదనలకు ఆమోదం తెలిపిందని ఎంపీ అన్నారు. త్వరలోనే తాను, రాష్ట్ర ఐటీశాఖ మంత్రి కె తారకరామారావు, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అమెరికా వెళ్లి ఎంటర్‌ప్రెన్యూర్స్‌ను ఆహ్వానించనున్నామని అన్నారు.

● రుక్మాపూర్‌లో వ్యవసాయానుబంధ పరిశ్రమలు

రుక్మాపూర్‌లో ఉన్న ప్రభుత్వ స్థలంలో మొక్కజొన్న, వరి, పండ్ల ఆధారిత పరిశ్రమలు నెలకొల్పడానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని, ఇక్కడ పలు వ్యవసాయాధారిత పరిశ్రమలు నెలకొల్పడానికి అవకాశాలున్నందున కేంద్రం నుంచి కూడా నిధుల మంజూరుకి ప్రయత్నం చేస్తున్నామని ఎంపీ వివరించారు. ఎల్‌ఎండీలోగల కేంద్రీయ విద్యాలయంలో ఈ సంవత్సరం నుంచే 11వ తరగతిలో విద్యాబోధన ప్రారంభించనున్నారని, పాఠశాలలోగల ఉపాధ్యాయుల ఖాళీలన్నింటిని త్వరలో భర్తీ చేస్తారని చెప్పారు.

● కరీంనగర్ డెయిరీ విస్తరణ

కరీంనగర్ డెయిరీని విస్తరిస్తూ నర్మాల వద్ద కొత్తగా దీని శాఖను ప్రారంభించనున్నామని అన్నారు. ఇందుకోసం 20 ఎకరాల స్థలాన్ని కూడా ఎంపిక చేస్తున్నామని, ఈ శాఖ ద్వారా కరీంనగర్ పాత జిల్లా పరిధిలోనే కాకుండా నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో కూడా పాడి పరిశ్రమ అభివృద్ధి చెందుతుందన్నారు.

● సిరిసిల్ల అపెరల్ పార్కులో బ్రాండెడ్ కంపెనీలు

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేతులమీదుగా సిరిసిల్ల జిల్లా కేంద్రంలో అపెరల్ పార్కుకు త్వరలో శంకుస్థాపన జరగనున్నదని వినోద్‌కుమార్ చెప్పారు. రెడీమేడ్ దుస్తుల తయారీని చేపట్టేందుకు బ్రాండెడ్ కంపెనీలను ఇక్కడికి రప్పించేందుకు ప్రయత్నం చేస్తున్నామని అందులో భాగంగానే తాను, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ సెప్టెంబర్ మొదటి వారంలో ముంబాయి వెళ్తున్నామని, అక్కడ ఈ కంపెనీల వారితో సమావేశం ఏర్పాటు చేసి పెట్టుబడుల విషయమై చర్చించనున్నామన్నారు.



కరీంనగర్ ఎంపీ వినోద్‌కుమార్

ఇక్కడ పాలసేకరణ చేయడంతోపాటు విక్రయాలను కూడా విస్తరించే అవకాశం కలుగుతుందని ఎంపీ అన్నారు.

● నర్మాలలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్

నర్మాల ప్రాజెక్టు వద్దనే ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌ను కూడా త్వరలో ప్రారంభించేందుకు ఐటీశాఖ మంత్రి కేటీఆర్ కృషి చేస్తున్నారని, మామిడి, జామ, సీతాఫలాలతో ఇక్కడ జ్యూస్ తయారీ ఇతర ఉత్పత్తుల తయారీ కోసం పరిశ్రమలను నెలకొల్పనున్నారని అన్నారు. ఉత్తర తెలంగాణ జిల్లాలకు కేంద్రంగా ఉన్న కరీంనగర్ విద్యా, వైద్య, ఐటీ రంగాల్లో అభివృద్ధి చెందే దిశగా తెలంగాణ ప్రభుత్వం దృష్టి సారిస్తున్నదని, ఎంపీగా తన నియోజకవర్గ పరిధిలో ఈ అభివృద్ధిని సాధించడంతోపాటు పాత కరీంనగర్ జిల్లా అంతటా అభివృద్ధి కార్యక్రమాలు విస్తరించేలా తాను తోడ్పాటునందిస్తానన్నారు. ఏ జిల్లాకు వెళ్లినా 15, 20 కిలో మీటర్ల దూరంలోనే మరో జిల్లా ప్రారంభమవుతుందని దీంతో జిల్లాలు వేరనే భావనే లేకుండా ప్రజలందరు ఎక్కడ అభివృద్ధి జరిగినా వాటి ఫలితాలను అనుభవించడానికి ఆయా కార్యక్రమాలను ఆహ్వానిస్తారని వివరించారు.

బాల భీముడు..



ప్రభుత్వాసుపత్రిలో జన్మించిన 4.5కిలో బాలభీముడు

కళ్యాణ్‌నగర్: గోదావరిఖని ప్రభుత్వాసుపత్రిలో ఆదివారం ఓ ఛోటాభీమ్ జన్మించాడు. తుమ్మ మహేశ్వరి ప్రసవం కోసం గోదావరిఖని ప్రభుత్వాసుపత్రికి రాగా వైద్యులు సాధారణ ప్రసూతి నిర్వహించారు. ఆమె 4.5కిలోల బరువున్న బాబుకు జన్మనిచ్చింది. మంచిర్యాల జిల్లా చెన్నూరు మండలం బడ్డిగూడెంకు చెందిన మహేశ్వరి, సతీష్ దంపతులు చెన్నూర్‌లో కూలీ పని చేసుకుంటూ జీవిస్తున్నారు. గతంలో వీరికి ఇద్దరు ఆడ పిల్లలున్నారు.

మూడవ కాన్పు కోసం గోదావరిఖని ప్రభుత్వాసుపత్రికి రాగా ఆసుపత్రి సూపరింటెండెంట్ సూర్యశ్రీ ఆధ్వర్యంలో డాక్టర్ చంద్రశేఖర్, పద్మ, నర్సు సరోజ మహేశ్వరికి సాధారణ ప్రసవం చేశారు. తల్లి, బిడ్డ క్షేమంగా ఉన్నట్టు వైద్యులు తెలిపారు.

'ప్రజాస్వామిక తెలంగాణ ప్రజల ఆకాంక్ష'



ప్రసంగిస్తున్న ప్రొఫెసర్ ఖాసీం

పెద్దపల్లి కల్చరల్: ప్రత్యేక తెలంగాణ ఏర్పాటుతోపాటు ప్రజాస్వామిక తెలంగాణ ఏర్పాటు ప్రజల ఆకాంక్ష అని విప్లవ రచయితల సంఘం రాష్ట్ర కార్యవర్గసభ్యుడు, నడుస్తున్న తెలంగాణ ఎడిటర్ ప్రొఫెసర్ కాశీం అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్‌కె గార్డెన్‌లో ఆదివారం మొదలైన తెలంగాణ అసంఘటిత కార్మిక సంఘాల సమాఖ్య రాష్ట్ర స్థాయి రెండు రోజుల శి క్షణ తరగతుల్లో భాగంగా మొదటి రోజు తరగతుల్లో ప్రధాన వక్తగా హాజరై ప్రజాస్వామిక తెలంగాణ అనే అంశంపై మాట్లాడారు. భారత దేశంలో 40 కోట్ల మంది అసంఘటిత కార్మికులు ఉన్నారని వీరంతా వ్య వసాయ రంగంలో ఏర్పడిన సంక్షోభంతో వల సబతుకులు మొదలయి అసంఘటిత కార్మికులుగా మారారని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా తొలి దశలో జరిగిన విప్లవోద్యమాలన్ని భూస్వాములకు వ్యాపారస్థులకు మధ్య జరిగినవేనని చైనా, అమెరికా, ఇంగ్లాండ్, యూరప్‌లలను జరిగిన పోరాటాలు కూడా అంతేనని కాలక్రమంలో కార్మికరంగ ఉద్యమాలు మొదలయ్యాయని పేర్కొన్నారు. విప్లవాలకు కార్మికులు నాయకత్వం వహించినప్పుడు మనం కోరుకున్న ప్రజాస్వామిక తెలంగాణ సిద్ధిస్తుందన్నారు. 1969 లోని తెలంగాణ ఉద్యమం 1972లో జై ఆంధ్ర ఉద్యమం, తెలంగాణ ప్రజాచైతన్యయాత్ర, నేటి తెలంగాణ ఏర్పాటుకు కారణం అన్నారు. తెలంగాణ జనసభ ఈ విషయంలో గొప్ప కృషి చేసి ఆకుల భూమయ్య లాంటి ఉద్యమకారున్ని, బెల్లి లలిత లాంటి ప్రజా గాయకుల్ని కోల్పోయిందన్నారు.

● మతోన్మాదులను ఎండకట్టాల్సిన అవసరం ఉంది కేయూ ప్రొఫెసర్ కాత్యాయిని విద్మహే

కార్మికులు పెట్టుబడిదారి వర్గాలపై పాలకులపై ఐక్యపోరాటాలు చేసినప్పుడే మతోన్మాద రాజకీయాలను ఎండగట్టవచ్చని కేయూ ప్రొఫెసర్ కాత్యాయిని విద్మహే అన్నారు. టాక్స్ రెండు రోజుల శిక్షణ తరగతుల్లో ప్రారంభోపన్యాసం చేస్తూ పలు అంశాపై సుదీర్ఘ ప్రసంగాన్ని అందించారు. భారత దేశంలో కార్మికవర్గంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉక్కుపాదం మోపుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మొదట టీఏకెఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బంటు శ్రీను ఎర్రజెండాను ఆవిష్కరించగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సగౌడ్ సంధానకర్తగా వ్యవహరించారు. ఈ తరగతుల్లో నాయకులు సామ్రాజ్యం తదితరులు పాల్గొన్నారు.

కార్గిల్ లేక్‌లో పడి బాలుడి మృతి



సందీప్ మృతదేహం

సిరిసిల్ల రూరల్ : సిరిసిల్ల పట్టణంలో కార్గిల్ లేక్‌లో పడి కుర్ర సందీప్(8) అనే బాలుడు ఆదివారం మృతి చెందాడు. కరీంనగర్ పట్టణానికి చెందిన శ్రీనివాస్ లలిత దంపతులకు కుమారుడు, కూతురు ఉన్నారు. పట్టణంలోని సాయినగర్‌లో ఉన్న శ్రీనివాస్ సోదరి కుమారుడి వివాహం కోసం ఈ నెల 16న శ్రీనివాస్ తన భార్య పిల్లలతో కలిసి సిరిసిల్లకు వచ్చాడు. అందరూ పెళ్లి వేడుకల్లో నిమగ్నమై ఉండగా శనివారం ఉదయం సందీప్ ఆడుకుంటూ వెళ్లిపోయాడు. సాయంత్రం వరకు సందీప్ కనిపించకపోవడంతో కుటుంబీకులు ఆందోళనకు గురయ్యారు. తెలిసిన చోటల్లా గాలించినా సందీప్ ఆచూకీ లభించలేదు. ఈ క్రమంలో ఇంటి వెనకనే ఉన్న కార్గిల్ లేక్‌లో ఆదివారం సాయంత్రం సందీప్ మృతదేహం పైకి తేలడంతో చూసిన ప్రజలు పోలీసులతో పాటు వెతుకుతున్న వారికి సమాచారం అందించారు. శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 2, 3

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): విద్యా విషయాల్లో ఆటంకాలు ఎదురవుతాయి. ప్రేమ బెడిసికొట్టే అవకాశం ఉంది. సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. పొదపు పథకాలు, పెట్టుబడుల విషయంలో ఆచితూచి ముందడుగు వేయండి.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): కుటుంబ వ్యవహారాలు మనస్తాపం కలిగిస్తాయి. బదిలీ ప్రయత్నాలు ఫలించకపోవచ్చు. కార్యాలయంలో కొంత అసౌకర్యానికి గురవుతారు. వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు.

మిథునరాశి: (మే21-జూన్21): విద్యార్థులు లక్ష్య సాధనకు పట్టుదలతో కృషి చేయాల్సి ఉంటుంది. వాహనాల కారణంగా అసౌకర్యానికి గురవుతాయి. రిప్రజెంటేటివ్‌లు, ఏజెంట్లకు శ్రమాధిక్యం. సమావేశాల్లో మాటపడాల్సి వస్తుంది.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులకు అటంకాలు కలిగే అవకాశం ఉంది. డిపాజిట్లపై మంచి ప్రతిఫలం అందుకుంటారు. రుణప్రయత్నాలు ఫలించకపోవచ్చు. ఖర్చులు అదుపులో పెట్టుకోవాలి.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): మనసును ఏదో వెలితి బాధిస్తుంది. చేపట్టిన పనులకు ఆటంకాలు ఎదురువుతాయి. కొత్తగా చేపట్టే పనుల ప్రారంభాన్ని వాయిదా వేయండి. అన్ని విషయాల్లో శ్రమాధిక్యం తప్పకపోవచ్చు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో అవాంతరాలు ఎదురవుతాయి. దీర్ఘకాలంగా వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. రహస్య సమాచారం అందుకుంటారు.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): మ్యూచువల్ ఫండ్స్, బ్యాంక్ డిపాజిట్లు, పొదుపు పథకాల వ్యవహారాలకు అనుకూల సమయం కాదు. సన్నిహితుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. స్నేహానుబంధాలు బలపడతాయి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఉద్యోగ, వ్యాపారాల్లో అనుకోని చికాకులు ఎదురవుతాయి. పెద్దల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి. గౌరవ, ప్రతిష్ఠలకు భంగం కలిగే అవకాశం ఉంది. సంకల్ప సాధనకు పట్టుదలతో కృషి చేస్తారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ప్రణాళిక లోపించడం వల్ల లక్ష్యాలు సాధించలేకపోతారు. న్యాయపరమైన వివాదాలకు ఆస్కారం ఉంది. సమావేశాలు, చర్చలు, వ్యూహరచనలకు అనుకూలం. విద్యార్థులకు శుభప్రదం.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఆస్పత్రులు, బ్యాంకులు, చిట్‌ఫండ్‌లు, మ్యూచ్యువల్ ఫండ్ రంగాల వారికి ఆర్థికంగా నిరుత్సాహకరం. గ్రాట్యుటీ, బీమా, పింఛన్ వ్యవహారాలు కొలిక్కి వస్తాయి. బాధాకరమైన సమాచారం అందుకుంటారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ఆర్థిక విషయాల్లో భాగస్వామి వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. వేడుకల్లో ఖర్చులు అంచనాలు మించుతాయి. స్పెక్యులేషన్లు, పెట్టుబడుల్లో నష్టాలు తప్పకపోవచ్చు. సమావేశాల్లో కీలకపాత్ర పోషిస్తారు.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): వ్యవసాయం, పరిశ్రమలు, హోటల్ రంగాల వారు లక్ష్య సాధనకు అధికంగా శ్రమించాలి. విందుల్లో పరిమితి పాటించాలి. ఇంటర్వ్యూలలో నిరాశ తప్పకపోవచ్చు. ఆస్పత్రులు సందర్శించాల్సి రావచ్చు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ఆంధ్రజ్యోతి
7
సిరిసిల్ల/వేములవాడ
సోమవారం 21 ఆగస్టు 2017
సిరిసిల్ల , తంగళ్లపల్లి, ముస్తాబాద్, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, గంభీరావుపేట, ఇల్లంతకుంట

మొక్కలు నాటిన తండా వాసులు

సిరిసిల్ల రూరల్ : మండలంలోని పెద్దూర్ శివారులోని దూప్యతండాలో హరితహారంలో భాగంగా ఆదివారం తండావాసులు రోడ్డుకు ఇరువైపుల మొక్కలు నాటారు. టీఆర్ఎస్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు భూక్యా రెడ్డినాయక్ ఆధ్వర్యంలో పెద్దూర్ సబ్‌స్టేషన్ నుంచి దూప్యతండా వరకు రోడ్లకు ఇరువైపుల మొక్కలను నాటారు. గత సంవత్సరం నాటిన మొక్కలు రోడ్డు వెడల్పులో పోతుండగా ఎక్స్‌కవేటర్ సహాయంతో వాటిని తీసి స్పిన్నింగ్ మిల్ పక్కన నాటారు. ఈ కార్యక్రమంలో భూక్య తిరుపతి, భూక్య శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఖాళీ ఉపాధ్యాయ పోస్టులతో అభ్యాసనాభివృద్ధి కుంటుపడుతోంది...

● బీసీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్‌గౌడ్

సిరిసిల్ల టౌన్ : రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టులతో అభ్యసనాభివృద్ధి రోజు రోజుకు కుంటుపడుతోందని బీసీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎల్లమ్మల లక్ష్మన్‌గౌడ్ అన్నారు. ఆదివారం సిరిసిల్లలో బీసీ ఉపాధ్యాయ సంఘ జిల్లా ముఖ్యనాయకుల సమావేశంలో లక్ష్మణ్‌గౌడ్ మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు అనుగుణంగా ఉపాధ్యాయులు లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ప్రస్తుతం విద్యా సంవత్సరంకు కనీసం విద్యావలంటీర్ల నియామకం చేపట్టక పోవడం విచారకరం అన్నారు. సీపీఎస్ విధానాన్ని వ్యతిరేకిస్తూ సెప్టెంబర్ 1న నిర్వహించే సామూహిక సెలవుకు బీసీ ఉపాధ్యాయ సంఘం సంపూర్ణ మద్దతునిస్తోందని అన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఖాళీగా ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీసీ ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆడెపు వేణు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కే దేవదాసు, జయరాం, కే రాంప్రసాద్, రాజేందర్, సత్తయ్య, అశోక్, దేవయ్య, కిరణ్, మహేష్, అంజయ్య, బాలకిషన్, బాలగౌడ్, తదితరులు పాల్గొన్నారు

జిల్లా అభివృద్ధికి కృషి చేస్తున్న కేటీఆర్



మాట్లాడుతున్న అందె సుభాష్

ఎల్లారెడ్డిపేట: జిల్లా అభివృద్ధికి మంత్రి కేటీఆర్ అహర్నిలు కృషి చేస్తున్నారని ఎల్లారెడ్డిపే మార్కెట్ కమిటీ ఛైర్మన్ అందె సుభాష్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో సుభాష్ మాట్లాడుతూ సిరిసిల్లకు నర్సింగ్ కళాశాలను మంజూరు చేసినందుకు గాను సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. నర్సింగ్ కళాశాల ద్వారా యువత స్థానికంగా విద్యనభ్యసించి ఉపాధి పొందుతారని పేర్కొన్నారు. భవిష్యత్తు తరాలకు బంగారు భవిష్యత్తును ఇవ్వడానికి డ్రైవింగ్ స్కూల్, అపెరల్ పార్క్, వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల, ఉచిత డయాలసిస్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా అభివృద్ధికి కృషి చేస్తున్న మంత్రి కేటీఆర్‌కు ఎల్లవేళలా రుణపడిఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్‌లు కొండ రమేశ్, శ్రీనివాస్‌రెడ్డి, జబ్బార్, రాగం ఎల్లయ్యయాదవ్, ల్యాగల శ్రీనివాస్‌రెడ్డి, తీగల ప్రకాశ్, గణపతిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రెండో రోజు కొనసాగిన సెర్ప్ ఉద్యోగుల సమ్మె



సమ్మెలో పాల్గొన్న ఉద్యోగులు

సిరిసిల్ల రూరల్ : కలెక్టరేట్ ఎదురుగా చేపట్టిన సెర్ప్ ఉద్యోగుల సమ్మె ఆదివారం కొనసాగింది. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థలో పని చేస్తున్న మండల సమాఖ్య అకౌంటెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, అంటెండర్ల సమస్యలను పరిష్కరిదంచడంతో పాటు వేతనాలు పెంచాలని మండల స్థాయి ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిరవధిక సమ్మె చేపట్టారు. రెండవ రోజైన ఆదివారం జిల్లా వ్యాప్తంగా పనిచేస్తున్న సెర్ప్ ఉద్యోగులు జిల్లా కేంద్రానికి తరలివచ్చి కలెక్టరేట్ వద్ద జరుగుతున్న సమ్మెల పాల్గొన్నారు. ఉద్యోగులు చేస్తున నిరవధిక సమ్మెకు ఐకేపీ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ సుధారాణీ, సీసీల యూనియన్ అధ్యక్షులు మద్దతు ప్రకటించారు. సెర్ఫ్ ఉద్యోగులకు వేతనాలు పెంచడంతో పాటు ఆరోగ్య శ్రీ పథకాన్ని వర్తింపజేసి హెల్త్‌కార్డులు అందిచాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు శ్రీనివాస్, నరేష్, సునీత, కళ్యాణీ, లక్ష్మి, దేవరాజు, అశోక్, వినోద్‌లు పాల్గొన్నారు.

ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి







సిరిసిల్ల, ఇల్లంతకుంట, ముస్తాబాద్‌లో రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు జరుపుతున్న నాయకులు

సిరిసిల్ల టౌన్ : దేశ మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం సిరిసిల్ల పట్టణంలో కాంగ్రెస్ కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి నాయకులు పూలతో ఘన నివాళులు అర్పించారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్, సెస్ మాజీ ఛైర్మన్ నాగుల సత్యనారాయణలు మాట్లాడుతూ దేశంలో అభివృద్ధి జరిగిందంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ కార్యదర్శి వెంగళ అశోక్, చంద్రంపేట ఎంపీటీసీ సూర దేవరాజు, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆకునూరి బాల్‌రాజు, నాయకులు నాయిని కిషన్, నాలుక సత్యం, మోర రవి, వెలుమల తిరుపతిరెడ్డి, అమీర్, తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని పాతబస్టాండ్ వద్ద రాజీవ్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. కేక్ కట్ చేశారు. అనంతరం స్థానిక అశ్విని ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు బండారి బాల్‌రెడ్డి, గౌస్, లక్ష్మారెడ్డిలు మాట్లాడుతూ దేశంకోసం ప్రాణాలు అర్పించిన రాజీవ్‌గాంధీ సేవలు చిరస్మరణీయం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దండు శ్రీనివాస్, కదిరె శ్రీనివాస్‌గౌడ్, కరికె శ్రీనివాస్, పందిర్ల లింగంగౌడ్, వరద బాబు, మోహన్‌నాయక్, ఎండీ గౌస్, సంతోష్, రాంరెడ్డి, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



తంగళ్లపల్లిలో రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు

ఇల్లంతకుంట : రాజీవ్‌గాంధీ జన్మదిన వేడుకలను యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో కేక్‌కట్ చేసీ స్వీట్లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు నక్క మహేష్‌యాదవ్ మాట్లాడుతూ రాజీవ్‌గాంధీ ప్రధానిగా చేసిన సమయంలో బడుగు బలహీవనవర్గాల ప్రజల సంక్షేమం కోసం పలు పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో మైనార్టీసెల్ అధ్యక్షుడు జమాల్, నాయకులు సంతోష్, శ్రీనివాస్, ప్రశాంత్, లోకేష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

గంభీరావుపేట: గంభీరావుపేటలో మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో దివంగత మాజీ ప్రదాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను ఆదివారం నిర్వహించారు. రాజీవ్‌గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేశారు. అనంతరం ప్రజలకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎగందడి స్వామి, ఉప సర్పంచ్ అక్కపల్లి బాలయ్య, కాంగ్రెస్ పట్టణ శాఖ అధ్యక్షుడు వేశాల వెంకటి, నాయకులు కొత్తపల్లి శ్రీనివాస్, జంగం రాజులు, ఎడబోయిన రాజు, కుతూబ్, రవి, నుషరత్, ప్రభాకర్, వెంకటేష్, గుడికాడి బాలయ్యలు ఉన్నారు.

తంగళ్లపల్లి : మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు వైద్య శివప్రసాద్ అధ్వర్యంలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకులను ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ సమీపంలో గల రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్‌కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కుతురు వెంకటరెడ్డి, మచ్చ శ్రీనివాస్, ఎడమల భూపల్‌రెడ్డి, మోర శ్రీహరి, సామాల రమేశ్, కందుకూరి రామగౌడ్, ఇటిక్యాల మహేందర్, మోర లక్ష్మిరాజం, ఎగుమామిడి రమణరెడ్డి, లింగాల భూపతి, మల్లేశం, ఎడ్మాల ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముస్తాబాద్ : ముస్తాబాద్ మండల కేంద్రంలో దివంగత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముస్తాబాద్ ప్రధాన కూడలిలో కేక్ కట్ చేసి వేడుకలు చేశారు. రాజీవ్‌గాంధీ ఆదర్శప్రాయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డీసీసీ కార్యదర్శి ఒరగంటి తిరుపతి, మండల అధ్యక్షుడు బుర్ర రాములుగౌడ్, ముస్తాబాద్ లక్ష్మీపతిగౌడ్, ఆగుళ్ల రాజేశం, బండారి రమేశ్, అరుట్ల రాజిరెడ్డి,బాలసాని శ్రీనివాస్‌గౌడ్, దీటి నర్సింలు, యెల్ల బాల్‌రెడ్డి, ఉపేంద్ర, గణేశ్, కదిరె సత్తయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

'ముదిరాజ్‌లు ధర్మయుద్ధానికి సిద్ధం కావాలి'



మాట్లాడుతున్న పర్శ హన్మండ్లు

గంభీరావుపేట: ముదిరాజ్‌లు తమ డిమాండ్ల సాధనకై ధర్మ యుద్ధానికి సిద్ధం కావాలని ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకుడు పర్శ హన్మండ్లు పిలుపునిచ్చారు. గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామంలో ముదిరాజ్‌ల చైతన్య సదస్సును ఆదివారం నిర్వహించారు. పర్శ హన్మండ్లు మాట్లాడుతూ ముదిరాజ్‌లకు వెయ్యి కోట్లు కేటాయించి బీసీ డి నుంచి బీసీ ఏ లోకి మార్చాలని డిమాండ్ చేశారు. మండలంలోని ముచ్చర్ల గ్రామంలో ముదిరాజ్‌లపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తి వేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు నాగ్యూరపు దేవేందర్, ప్రధాన కార్యదర్శి ఓరుగంటి నర్సింలు, యూత్ అధ్యక్షుడు సంజీవ్, ప్రధాన కార్యదర్శి పెరుమల్లి రమేష్, నాయకులు దేవయ్య, అంజనేయులు, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

చిత్తశుద్ధితో పోరాడుతాం...

● ఎస్‌టీయూ టీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి సదానంద్ గౌడ్

సిరిసిల్ల టౌన్ : కంట్రీబ్యూటరీ పెన్షన్ స్కీమ్ విషయంలో రాజకీయాలు చేయబోమని, చిత్తశుద్ధితో పోరాటం చేస్తామని ఎస్‌టీయూ టీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి సదానంద్ గౌడ్ అన్నారు. శనివారం రాత్రి సిరిసిల్ల పట్టణం వస్త్ర వ్యాపార సంఘం భవనంలో ఎస్టీయూ టీఎస్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఎస్టీయూ టీఎస్ 70 వసంతాల ఆవిర్భావ ఉత్సవాలని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సదానంద్ గౌడ్ మాట్లాడుతూ సీపీఎస్ విధానం అంతమే మా పంతంగా పోరాటం చేస్తున్నామని అన్నారు. సెప్టెంబర్ 1న సీపీఎస్ రద్దుకై సామూహిక సెలవుకు ఎస్‌టీయూ టీఎస్ సంపూర్ణ మద్దతు ఇస్తుందని అన్నారు. సిరిసిల్ల మార్కెట్ కమిటి ఛైర్మన్ జిందం చక్రపాణి, కథ రచయిత పెద్దింటి అశోక్ మాట్లాడుతూ ఎస్‌టీయూ సంఘం బోధనలో అమ్మలాంటి లాలన చూపుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారాలు చూపడంలో పెద్దన్న పాత్రను పోషిస్తుందని అన్నారు. ఈ సమావేశంలో ఎస్టీయూ టీఎస్ జిల్లా అధ్యక్షుడు కె దయానంద్, ప్రధాన కార్యదర్శి బోయన్నగారి నారాయణ, రాష్ట్ర కౌన్సిలర్ బుర్ర కృష్ణప్రసాద్, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు కటకం రమేష్, ప్రధాన కార్యదర్శి ఎస్ ప్రభాకర్‌రావు, 13 మండలాల అధ్యక్ష, కార్యదర్శులు, రమేష్, రవీందర్, చాట్ల మల్లేశం, బి శ్రీనివాస్, లక్ష్మినారాయణ, భాస్కరాచారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సదానంద్ గౌడ్

జంబ్లింగ్ వర్డ్స్

1. WLKA ▸ ....
2. NGKI ▸ ....
3. DMBU ▸ ....
4. MEUT ▸ ....

జంతర్‌మంతర్

1. ద్భుఅతం ▸ ....
2. తణంక్ష ▸ ....
3. త్తిడిఒ ▸ ....
4. సంవికా ▸ ....

చెప్పగలరా?

పాలులో ఉన్నా కానీ వేలులో లేను
యతిలో ఉన్నా కానీ గతిలో లేను
సందులో ఉన్నా కానీ విందులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

సూక్తి

మనం ఉన్నతంగా ఎదగడానికీ, నష్టపోవడానికీ కారణం మన ఆలోచనలే.

రోబోల రికార్డ్ బ్రేక్ డ్యాన్స్

రోబో స్టెప్పు వేస్తే.. అదిరి పోతుంది కదూ! మరి ఒకేసారి వెయ్యికి పైగా రోబోలు కదం తొక్కితే.. డ్యాన్సులు చేసి అదరగొడితే అద్భుతం కదా! ఒకే సైజులోని రోబోలన్నీ కాలంలో ఒకే రీతిలో డ్యాన్స్ చేసి 'గిన్నిస్ పుటల్లో' స్థానం పొందాయి.

సాంకేతిక పరిజ్ఞానంతో అభివృద్ధి పరిచిన 1069 రోబోలు విభిన్నంగా డ్యాన్స్ చేసి చూపరులను ఆకట్టుకున్నాయి. ప్రపంచ రికార్డును సాధించి గిన్నిస్ పుటలకెక్కాయి. డబ్ల్యు.ఎల్ ఇంటిలెజెంట్ టెక్నాలజీ కంపెనీ లిమిటెడ్ వీటిని రూపొందించింది. 'వన్ గ్రూప్ కంట్రోల్ సిస్టమ్' ప్రోగ్రామ్ ఆధారంగా ఇవి ఏకకాలంలో డ్యాన్స్ చేశాయి. చిందులతో కదం తొక్కిన ఆ రోబోల పేరు 'దోబి'. చైనాలో గతంలో జరిగిన బీర్ ఫెస్టివల్ సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో 1007 రోబోలు బ్రేక్ డ్యాన్స్ చేసి గిన్నిస్ రికార్డు సృష్టించాయి. ఆ రికార్డును 'దోబి' రోబోలు ప్రస్తుతం బద్దలుకొట్టాయి. ఈ దోబి రోబోల ఎత్తు - 47.3 సెంటీమీటర్లు. ఇవి పాటలు పాడటంతో పాటు, ఫుట్‌బాల్ కూడా ఆడతాయి. కుంగ్‌ఫూ కూడా చేయడం విశేషం. వీటి డ్యాన్సింగ్ వీడియోను యూట్యూబ్‌లో గంట వ్యవధిలోనే లక్షల మంది చూశారు.

మీకు తెలుసా?

షాంగై ఎక్స్‌పో పార్క్‌లో గత సంవత్సరం జరిగిన 'ఫ్రాన్స్ నేషనల్ పెవిలియన్ డే'లో సందర్శకులను అలరించేందుకు నిర్వాహకులు 20 రోబోలతో డ్యాన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతేకాదు వాటితో సాకర్ కూడా ఆడించారు.





'రోబో' స్టెప్పుల రికార్డు

ప్రభుదేవా డ్యాన్స్ మెరుపులు, చిరంజీవి స్టెప్పులు అందరికీ తెలుసు. మరి చిందులేసే రోబోలు తెలుసా? చైనా కొత్త సంవత్సర వేడుకల్లో భాగంగా 540 రోబోలు ఒకే వేదికపై డ్యాన్సులు చేసి అలరించాయి. అంతేకాదు ప్రపంచంలోనే అత్యధిక మంది వీక్షించిన టీవీ ప్రోగ్రామ్‌గా అది రికార్డులకెక్కింది. రోబోలు చిందేస్తుంటే 26 డ్రోన్లు ఆ నృత్యాన్ని వీడియో తీశాయి. చైనా సెంట్రల్ టెలివిజన్(సీసీటీవీ) ఈ కార్యక్రమాన్ని ప్రసారం చేయగా 70 కోట్ల మంది వీక్షించటం విశేషం. ప్రపంచంలోనే అత్యధిక ప్రజలు చూసిన కార్యక్రమంగా రోబో డ్యాన్స్ నిలిచింది. సాహిత్యాన్ని, సంగీతాన్ని అనుసరించి కొరియోగ్రాఫర్లు డ్యాన్స్ కంపోజ్ చేస్తారు. అదే విధంగా రోబోలు సంగీతానికనుగుణంగా నృత్యం చేసేలా వీటిని రూపొందించారు. 'ప్రతి రోబోలో 16 స్టీరింగ్ ఇంజిన్లు ఉన్నాయి. మానవుడి తల, కాళ్లు, చేతులు ఏ విధంగా అయితే కదుపుతారో అదే విధంగా రోబోలు కదలడానికి వీలుగా ఈ స్టీరింగ్ ఇంజిన్స్ ఉపయోగపడతాయి.

రోబోట్ డ్యాన్స్

రోబోలను ఇమిటేట్ చేస్తూ చేసే డ్యాన్సే 'రోబోట్ డ్యాన్స్'. మైఖేల్ జాక్సన్‌తో ఈ డ్యాన్స్ బాగా ప్రాచుర్యంలోకి వచ్చింది. 'డ్యాన్సింగ్ మెషిన్' పాటలో - మైఖేల్, తన సోదరులతో కలిసి 'రోబోట్ డ్యాన్స్' చేశారు. 'బిల్లి జీన్' అనే పాటలో కూడా 'రోబోట్ డ్యాన్స్' చేసి అలరించాడు.


మెల్‌బోర్న్ యూనివర్సిటీలో 'రోబోగాల్స్' అనే బృందం, 318 మంది 'రోబోట్ డ్యాన్స్' చేసి వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం పొందారు.

ఔనా!



వాసన పసిగట్టే శక్తి శునకాల కన్నా, చీమలకే ఎక్కువ.

బొమ్మ గీయండి



దారి కనుక్కోండి



రంగులు వేయండి



నవ్వుల్ నవ్వుల్

అప్పారావు : ఏరా! వెళ్లినప్పుడు నాలుగు గంటల్లో విజయవాడ వెళ్లావు కదా! వచ్చేటప్పుడు ఎనిమిది గంటలు పట్టిందేం?

సుబ్బారావు : కారు తయారు చేసిన వెధవ ఎవడో గానీ, ముందుకు వెళ్లడానికి నాలుగు గేర్లు ఇచ్చాడు. వెనక్కి రావడానికి రెండు గేర్లు మాత్రమే ఇచ్చాడు రా!

అప్పారావు : !!!!!!!!!


టంగ్ ట్విస్టర్స్

1. Upper roller lower roller Upper roller lower roller. ..
2. Swan swam over the sea,
   Swim, swan, swim!
   Swan swam back again
   Well swum, swan!
3. I saw a saw that could out saw any other saw I ever saw.

చుక్కలు కలపండి



మీకు తెలుసా?



ప్రపంచంలో రెండు శాతం మందికి మాత్రమే ఆకుపచ్చ రంగు కళ్లు ఉంటాయి.

జవాబులు

చెప్పగలరా? : పాయసం
జంతర్‌మంతర్ : 1. అద్భుతం 2. తక్షణం 3. ఒత్తిడి 4. వికాసం
జంబ్లింగ్ వర్డ్స్ : 1. WALK 2. KING 3. DUMB 4. MUTE

వరప్రదాయినికి... అంకురార్పణ

ఉత్తర తెలంగాణలోని కరువు పరిస్థితులు, సముద్రం పాలవుతున్న గోదావరి జలాలను సద్వినియోగం చేసుకోవాలని 1963 జూలై 26న ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ నిర్మాణానికి పునాది రాయి వేశారు. 1970లో ప్రాజెక్ట్ పూర్తయింది. 1978 వరకు ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు సాగునీరు అందింది. అనేక ఒడిదుడుకుల మధ్య ఇప్పుడు శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ తన ఉనికి కోల్పోయే పరిస్థితి వచ్చింది. రెండు పంటలకు సాగునీరు అందించేందుకు ఏర్పాటు చేసిన ఈ ప్రాజెక్ట్ ఒక్కోమారు ఒక్క పంటకు కూడా నీరందించలేని దుస్థితికి చేరుకుంది. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'పునర్జీవనం'తో ప్రాజెక్టు పూర్వ వైభవం సంతరించుకోనుంది.

- ఆంధ్రజ్యోతి, జగిత్యాల



- పునాది రాయి వేసిన ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ
- 18 లక్షల ఎకరాలకు సాగునీటి లక్ష్యం
- ఏడేళ్లకు పూర్తయిన ప్రాజెక్ట్ నిర్మాణం
- 1978లో శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్‌గా నామకరణం చేసిన సీఎం చెన్నారెడ్డి



ప్రాజెక్ట్ మ్యాప్‌ను పరిశీలిస్తున్న ఎన్టీఆర్ (ఫైల్)

54 ఏళ్ల క్రితం పునాది..

ఉత్తర తెలంగాణ రైతులకు వరప్రదాయిని శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్‌కు పునాది పడి 54 ఏళ్లు అవుతోంది. ప్రాజెక్టులు ఆధునిక దేవాలయాలు అన్న ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ మాటలను నిజం చేస్తూ ఎంతో మంది కుటుంబాల్లో వెలుగులు నింపింది. నిజాం సర్కార్ చివరి దశలో శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టాలని ప్రతిపాదనలు తయారు చేసినప్పటికీ అడుగు ముందుకు పడలేదు. 1951లో అప్పటి ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు ప్రాజెక్ట్ నిర్మాణం కోసం కేంద్రం అనుమతి కోరినప్పటికీ ఫలించలేదు. కరువు కోరల్లో ఉన్న ఉత్తర తెలంగాణకు సాగునీటి వనరులు మెరుగుపరచాలన్న రాష్ట్ర ప్రభుత్వ విన్నపంతో కేంద్రం సర్వే చేపట్టింది. పోచంపాడ్ ప్రాజెక్ట్ నిర్మాణానికి ఆమోదం తెలిపింది. 1963, జూలై 26న అప్పటి భారత ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ప్రాజెక్ట్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మహారాష్ట్ర మీదుగా వచ్చే గోదావరి నదిపై బాల్కొండ మండలం పోచంపాడ్ సమీపంలో ఆనకట్ట నిర్మించారు. కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, వరంగల్ జిల్లాలోని 18 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలని లక్ష్యంగా నిర్ణయించారు. 36 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి, చేపల పెంపకానికి ఉపయోగపడే వి. దంగా శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ నిర్మాణానికి డిజైన్ చేశారు. ఏడు సంవత్సరాలకు 1970 జూన్‌లో ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తయింది.

112 టీఎంసీలకు ప్రాజెక్ట్ డిజైన్

ప్రాజెక్ట్‌ను 112 టీఎంసీల సామర్థ్యం(1091 అడుగుల నీటిమట్టం)తో 175 చదరపు మైళ్ల విస్తీర్ణంతో నిర్మించారు. గోదావరి జన్మించిన నాసిక్ త్రయంబకేశ్వర్ నుంచి 365 మైళ్ల దూరంలో సముద్ర మట్టానికి 980 అడుగుల ఎత్తులో ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టారు. వరద తాకిడిని తట్టుకునే విధంగా పెద్ద బండరాతి ప్రాంతంలో నిర్మాణం చేపట్టారు. ప్రారంభంలో రూ.40.10 కోట్ల అంచనాతో పనులు ప్రారంభం కాగా, ప్రాజెక్ట్ పూర్తయ్యేనాటికి రూ.1600 కోట్లు ఖర్చు అయింది. 1970జూన్ చివరి వారంలో ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తి అయింది. 1978, నవంబర్ 5న అప్పటి ముఖ్యమంత్రి మర్రి చెన్నారెడ్డి ప్రాజెక్ట్ సందర్శనకు వచ్చి శ్రీ కోదండ రామాలయం పక్కనే ఉండటంతో ప్రాజెక్ట్‌కు శ్రీరాంసాగర్‌గా నామకరణం చేశారు. దక్షిణం వైపు కాలువ ద్వారా కరీంనగర్, వరంగల్‌కు నీటి విడుదల జరుగుతుండటంతో కాకతీయ కాలువ అని పేరు పెట్టారు. ఆదిలాబాద్ జిల్లాలో సరస్వతి ఆలయం ఉండటంతో ఆ జిల్లాకు నీరందించే కాలువకు సరస్వతి కాలువ అని నామకరణం చేశారు. నిజామాబాద్ జిల్లాలో పంటలు అధికంగా పండుతుండటంతో ఆ కాలువకు నీరందించే కాలువకు లక్ష్మి కాలువ అని నామకరణం చేశారు.


సాగుతున్న ప్రాజెక్టు పనులు (ఫైల్)

1970 నుంచి నీటి విడుదల


శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ నుంచి మొదటిసారిగా 1970లో నీరు విడుదల చేశారు. ఉమ్మడి కరీంనగర్, వరంగల్ జిల్లాలకు సాగు, తాగునీరు అందించేందుకు కాకతీయ కాలువ నిర్మాణం చేపట్టారు. మొదట డి-29 వరకు కాకతీయ కాలువ నిర్మాణం పూర్తయింది. దీంతో జగిత్యాల జిల్లాలోని మెట్‌పల్లి, మల్లాపూర్ వరకు సాగునీరు అందింది. ఆ తర్వాత 1972లో జగిత్యాల, ధర్మపురి, వెల్గటూర్ తదితర ప్రాంతాలకు నీరందగా, 1974లో గొల్లపల్లి, ధర్మారం ప్రాంతాలకు సాగు నీటిని సరఫరా చేశారు. డి-5 నుంచి డి-83 ఎ వరకు పూర్తి కావడంతో జగిత్యాల జిల్లాలో లక్షా 18 వేల ఎకరాలకు నీరందించాలని నిర్ణయించి విడతలవారిగా నీటిని విడుదల చేశారు. డి-83 కాలువ కూడా 1977లో పూర్తి కాగా పెద్దపల్లి జిల్లా పరిధిలోకి వచ్చే సుల్తానాబాద్‌కు నీటిని విడుదల చేశారు. డి-88, డి-89, డి-91, డి-92, డి-93 కాలువలు కూడా పూర్తి కావడంతో పెద్దపల్లి, మంథని ప్రాంతాలకు సాగునీటిని అందించారు. 1981లో దిగువ మానేరు కింద హుజురాబాద్ ప్రాంతానికి డీడబ్ల్యూఎం కాలువ ద్వారా నీరు అందగా, 1986లో వరంగల్ జిల్లాకు నీరందించారు.

రూపాయి కూలీకి పొద్దంతా పని చేశాం

● తాటికొండ నర్సయ్య, జగిత్యాల



నేను 2వ తరగతి చదువుతున్నప్పుడే శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ నిర్మాణం జరిగింది. మా నాన్న చిన్నయ్య బంగారం పని చేస్తుండేవాడు. మేము ఐదుగురం అన్నదమ్ములం. ఇద్దరు అక్కాచెల్లెళ్లం. అమ్మ, నాన్నతో కలిపితే 9 మందిమి. పూట గడవడమే కష్టంగా ఉండేది. అమ్మ కాలువ నిర్మాణ పనులకు వెళ్తుండేది. నాకు 15 ఏళ్ల వయస్సు అప్పుడు. నేను కూడా కాలువ పనులకు వెళ్లేవాడిని. పొద్దున 8 గంటలకు పోతే సాయంత్రం 5 గంటల వరకు పని చేసేటోళ్లం. రోజుకు రూపాయి చొప్పున కూలీ ఇచ్చేవాళ్లు. అప్పుడు ఇంత సౌకర్యం లేదు. కంక బొంగులతో పరాంచె కడితే కూలీపని చేసేటోళ్లం. సిమెంట్ ఎత్తుకుని పైదాకా ఎక్కేవాళ్లం. అప్పుడు తిండి కూడా సక్రమంగా దొరికేది కాదు. మక్క గట్కా తినేటోళ్లం. ఐదేళ్లకు పైగానే అందులో పని చేసినా. పైసలు సక్రమంగా వచ్చేటివి కాదు. మేము పని చేసినప్పుడు 30 పైసలకు సబ్బు దొరికేది. రూ.50 పెడితే తులం బంగారం వచ్చేది. నాకు ఇప్పటికీ గుర్తు మా అన్న పెళ్లి కోసం నిర్మల్‌కు పోయి బంగారం తెచ్చినం. అప్పుడు భూములకు నీళ్లెక్కడివి. అన్నీ బీళ్లుగానే ఉండేవి.


ప్రాజెక్ట్ నిర్మాణ పనులు చేస్తున్న కూలీలు (ఫైల్)


ప్రాజెక్ట్ నిర్మాణ పనులు (ఫైల్)


మట్టి విగ్రహాలను విద్యార్థులతో కలిసి తయారు చేస్తున్న అనురాధ

మట్టి గణపతి...మహాగణపతి...

● పీవోపీ విగ్రహాలతో పర్యావరణానికి హాని

హుజూరాబాద్ టౌన్: మట్టి గణపతి మహాగణపతి.. మట్టితో చేసిన విగ్రహాలే పర్యావరణానికి మేలు చేస్తాయి. ఈ నెల 25న రాబోయే వినాయక చవితి కోసం ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన వినాయక విగ్రహాలను కాకుండా మట్టితో చేసిన వినాయక విగ్రహాలనే పూజించాలంటూ ఇప్పటికే పలు ప్రభుత్వం, పలు స్వచ్ఛంద సంస్థలు అవగాహన కల్పిస్తున్నాయి. ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయన రంగుల విగ్రహాలను నీటి కాలువలు, చెరువుల్లో వందల, వేల సంఖ్యల్లో నిమజ్జనం చేస్తున్నారు. ఈ విగ్రహాల తయారీలో వాడే మాలిబ్డినం, కర్బనం, సల్ఫర్, జిప్సం, ఫాస్ఫరస్, మెగ్నీషియం సల్ఫేట్ వంటి రసాయనాలు నీటిలో చేరడంతో నీటిలో ఆమ్లత్వం, భార లోహాల సాంద్రత పెరిగి జలచరాల ప్రాణాలు హరిస్తున్నాయి. భూగర్భ జలాల రీచార్జీని అడ్డుకుంటున్నాయి. నీటి కాలుష్యం భూగర్భ జలాలను కూడా కలుషితం చేస్తున్నాయి.

పీవోపీ వినాయకులతో కలిగే అనర్థాలు:

- పర్యావరణానికి హాని చేస్తాయి.
- నీటిలో కరగవు
- రసాయన రంగులు మాత్రం కరిగి నీటిని కలుషితం చేస్తున్నాయి.
- భూమిలోనికి నీటిని చెరనివ్వవు
- చెరువులు, కాలువల్లో ప్రవాహానికి అడ్డుపడి మేట వేస్తాయి
- జలచరాల మరణానికి కారణం అవుతాయి
- అనారోగ్య సమస్యలు కలుగుతాయి

మట్టి వినాయకులతో లాభాలు:

- పర్యావరణానికి మేలు చేస్తాయి
- నీటిలో సులభంగా కరిగిపోతాయి. సహజమైన రంగులు నీటిలో కరిగి ఎలాంటి హానీ చేయవు... ఎరువుగా పని చేస్తాయి.
- భూగర్భ జలాలు కలుషితం కావు. భూమిలోనికి నీరు చేరనిస్తాయి

మట్టి విగ్రహాలనే పూజించాలి

● అనురాధ, గ్రీన్ కోర్ టీచర్



వినాయకచవితి పండుగకు ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారు చేసి రసాయన రంగులు అద్దిన పెద్దపెద్ద వినాయకులను మనం కొని తెచ్చి కాలువలు, చెరువుల్లో నిమజ్జనం చేయడంతో జల కాలుష్యం పెరిగి తీవ్ర నష్టం జరుగుతుంది. బంక మట్టితో తయారు చేసిన వినాయకులను పూజించి నిమజ్జనం చేసి జలకాలుష్యాన్ని, పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి. నేను పది సంవత్సరాలుగా మట్టి వినాయక విగ్రహాలను తయారు చేసి ఉచితంగా పంపిణీ చేస్తున్నాను.

బీర్‌పూర్ టూ నాగ్‌పూర్

గొర్రెల పంపిణీలో గోల్‌మాల్



రేకులపల్లి క్రాస్‌రోడ్డు వద్ద డీసీఎంలో ఎక్కిస్తున్న గొర్రెలు

బీర్‌పూర్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గొల్ల, కుర్మల కోసం పంపిణీ చేస్తున్న సబ్సిడీ గొర్రెలు పక్కదారి పడుతున్నాయి. మండలాల్లో ఎంపికైన లబ్ధిదారులకు ఆయా రాష్ట్రాలలో కొనుగోలు చేసి అందిస్తున్నామని చెబుతున్నా అధికారులు కేవలం కాగితాలకే పరిమితం చేస్తున్నారు. సొంత మండలంలో కొనుగోలు చేసి నాగ్‌పూర్ ప్రాంతాలకు తరలించి అవే గొర్రెలను కొనుగోలు చేసి తెచ్చినట్లుగా లబ్ధిదారులకు అంటగడుతున్నారు. ఆదివారం మండలంలోని రేకులపల్లి క్రాస్‌రోడ్డు వద్ద వర్షం కురుస్తుండగా రెండు డీసీఎం ట్రాలీల్లో గొర్రెలను ఎక్కిస్తూ ఆంధ్రజ్యోతికి చిక్కారు. ఈ గొర్రెలను ఎక్కడికి తరలిస్తున్నారని సదరు వ్యక్తులను ప్రశ్నించగా పొంతనలేని సమాధానం చెప్పారు.

కేసీఆర్ కిట్ల తరలింపుపై విమర్శలు..

- దారిమళ్లుతున్నాయనే ప్రచారం..
- అక్రమాలకు తావులేదంటున్న అధికారులు



ఇంటి ముందు కేసీఆర్ కిట్లు

సిరిసిల్ల టౌన్: సిరిసిల్ల పట్టణంలో కేసీఆర్ కిట్ల తరలింపుపై ఒక్కసారిగా కలకలం రేగింది. సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా వైద్య విధాన పరిషత్‌కు కేసీఆర్ కిట్లను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సరఫరా చేయడానికి స్టోర్‌రూం ఏర్పాటుచేశారు. స్టోర్‌రూం నుంచి ఆదివారం ఐదు కేసీఆర్ కిట్లను ఇద్దరు వ్యక్తులు ద్విచక్రవాహనంపై తీసుకొని వెళ్తుండగా దారి మళ్లుతున్నాయని ప్రచారం అందుకుంది. ప్రభుత్వ ఆసుపత్రి నుంచి ఇద్దరు వ్యక్తులు కేసీఆర్ కిట్లును సర్దార్‌నగర్‌లోని ఓ ఇంట్లోకి తీసుకెళ్లడంతో స్థానికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. విషయం తెలుసుకున్న పాత్రికేయులు సంఘటన స్థలానికి చేరుకొని ఫొటోలు తీయడంతో కేసీఆర్ కిట్లను తరలించిన వ్యక్తులు కంగారు పడ్డారు. చందుర్తి మండలం పీఎస్‌లో ఫార్మసిస్టుగా పనిచేస్తున్నానని కేసీఆర్ కిట్లను పీఎస్‌కు తీసుకెళ్లున్నామని మామిడాల సుదర్శన్ వివరణ ఇవ్వడానికి ప్రయత్నించాడు. పీఎస్‌కు తరలించకుండా ఇంటికి ఎందుకు తీసుకొచ్చావని పాత్రికేయులు ప్రశ్నించగా డాక్టర్ సంధ్య ఈ రోజు తీసుకొని ఉదయం పీఎస్‌కు తీసుకెళ్లి ప్రసూతి ఆయిన మహిళలకు ఇవ్వమన్నారని పేర్కొన్నారు. దీనిపై కేసీఆర్ కిట్ల జిల్లా ఇన్‌చార్జి కార్తిక్ సెల్‌కు ఫోన్ చేయగా తాను శనివారం హైదరాబాద్‌కు వచ్చానని, సోమవారం ఉదయం కేసీఆర్ కిట్లను ఇవ్వాల్సి ఉందని పేర్కొన్నారు. తన సబార్డినేటర్‌కు ఇవ్వమని చెప్పినట్లు తెలిపారు. ఐదు కేసీఆర్ కిట్ల పంపిణీ రిజిస్టర్‌ను చూపించమనగా సబార్డినేటర్ అందుబాటులో లేదని సోమవారం అందజేస్తామన్నారు. అర గంట కింద కేసీఆర్ కిట్లును చందుర్తి ఫార్మసిస్టు సుదర్శన్‌కు ఇచ్చిన సబార్డినేటర్ అందుబాటులో లేదని చెప్పడంతో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యమంత్రి పేద ప్రజల కోసం ప్రతిష్టాత్మకం ప్రారంభించిన కేసీఆర్ కిట్లు పక్కదారి పట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రతీ కిట్టు ఆన్‌లైన్‌లో నమోదవుతుంది

- కార్తిక్ కేసీఆర్ కిట్ల జిల్లా ఇన్‌చార్జి

ప్రసూతైనవారికి కేసీఆర్ కిట్లను అందజేస్తున్నాం. ప్రతీ కిట్టు ఆధార్‌కార్డుతో ఆన్‌లైన్‌లో నమోదవుతుంది. చందుర్తి పీఎస్ పరిధిలో ప్రస్సూతి ఆయిన ఐదుగురు మహిళలకు కేసీఆర్ కిట్లను సోమవారం ఉదయం ఇవ్వనున్నామని చెప్పడంతో ఫార్మసిస్టు సుదర్శన్‌కు అందించాం. కేసీఆర్ కిట్ల పంపిణీపై అనుమానాలు అవసరం లేదు.

మట్టి విగ్రహాలనే పూజిద్దాం..

● పర్యావరణం... మా పథం అంటున్న స్నేహాలయ యువకులు



మట్టి వినాయకున్ని ప్రతిష్టాపించిన నిర్వాహకులను అభినందిస్తున్న స్నేహాలయ సభ్యులు



మెట్‌పల్లిలో పోస్టర్ల ద్వారా ప్రచారం

మెట్‌పల్లి: పర్యావరణ పరిరక్షణే.. మాపథమంటూ మెట్‌పల్లిలో స్నేహాలయ ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు విస్తృత కార్యక్రమాలు చేపడుతున్నారు. మట్టి విగ్రహాలనే పూజిద్దామని... పర్యావరణం రక్షిద్దామంటూ ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారు చేస్తున్న విగ్రహాలతో పర్యావరణానికి హాని కలుగుతోంది. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మెట్‌పల్లిలో స్నేహాలయ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మట్టి వినాయకులను పూజించాలని కోరుతూ ప్రతి సంవత్సరం విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. వినాయక చవితి ఉత్సవాల్లో మట్టి విగ్రహాలను ప్రతిష్టాపించాలని కోరుతూ కరపత్రాలను ఆవిష్కరించడం, పోస్టర్లను విడుదల చేయడం వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. అదే విధంగా మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారు చేసిన విగ్రహాల వల్ల కలిగే నష్టాలను వివరిస్తున్నారు. మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్టాపించే వారిని ప్రోత్సహిస్తున్నారు. మట్టితో తయారు చేసిన విగ్రహాలను ప్రతిష్టించి పర్యావరణాన్ని కాపాడుకోవాలని స్నేహాలయ సభ్యులు కోరుతున్నారు.



కాలుష్యాన్ని నివారించాలి..

- కోట కిరణ్‌కుమార్, స్నేహాలయ అధ్యక్షుడు, మెట్‌పల్లి

పర్యావరణ కాలుష్యం పెరిగిపోతోంది. వినాయక విగ్రహాలను ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారు చేయడం, వాటిని కాలువలు, చెరువుల్లో నిమజ్జనం చేయడం వల్ల నీరు కలుషితమవుతోంది. దీన్ని నివారించాలి.

ఓడీఎఫ్ నగరంగా రామగుండం

కోల్‌సిటీ : రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌ను బహిరంగ మలమూత్ర విసర్జన రహిత నగరం(ఓడీఎఫ్)గా ప్రకటించారు. ఈ మేరకు మున్సిపల్ కార్పొరేషన్ నోటిఫికేషన్ జారీ చేసింది. స్వచ్ఛ భారత్‌లో భాగంగా రాష్ట్రంలోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను బహిరంగ మలమూత్ర విసర్జన రహిత పట్టణాలుగా తీర్చిదిద్దాలని మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ ఆదేశాలతో కార్పొరేషన్ యంత్రాంగం చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా కార్పొరేషన్ పరిధిలో బహిరంగ మలవిసర్జన జరుగుతున్న ప్రాంతాలపై దృష్టి పెట్టింది. శివారు గ్రామాలు, రోజువారీ, వలస కూలీలు నివసిస్తున్న ప్రాంతాల్లో వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించాలని సంకల్పించారు. కార్పొరేషన్ పరిధిలో 4,529 వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించారు. వీటితో పాటు నేరుగా డ్రైన్‌లపై ఉన్న మరుగుదొడ్ల స్థానంలో ఇన్‌శానిటరీ మరుగుదొడ్లను నిర్మించారు. కార్పొరేషన్ పరిధిలో అత్యధికంగా రామగుండం పట్టణంతో పాటు పీకే రామయ్యకాలనీ, ఇందిరానగర్, మల్కాపురం వంటి ప్రాంతాల్లో ఎక్కువ వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం జరిపారు. సింగరేణి కాలనీలైన యైటింక్లయిన్ 39, 40 డివిజన్లు, ఎన్‌టీపీసీ ప్రాంతాలైన 47, 48 డివిజన్లలో దరఖాస్తులు రాలేదు. సింగరేణి కార్మికులు అత్యధికంగా నివాసముండే ప్రాంతాల్లో ఇప్పటికే మరుగుదొడ్ల వ్యవస్థ, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ ఉండడంతో కొత్త నిర్మాణాల అవసరం పడలేదు. ఒక్కో మరుగుదొడ్డికి రూ. 12వేలు బిల్లులు చెల్లించారు.

కాంట్రాక్టర్లకు టార్గెట్‌తో నెరవేసిన లక్ష్యం

రామగుండం కార్పొరేషన్‌ను ఓడీఎఫ్‌గా ప్రకటించాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు రావడంతో యంత్రాంగం పూర్తిస్థాయిలో రంగంలోకి దిగింది. లబ్ధిదారులు నిర్మించుకునేందుకు ఆసక్తి ప్రదర్శించక పోవడం, గతంలో కొందరు వ్యక్తులు నిర్మాణాలు జరిపినా వాటిని మధ్యలోనే నిలిపివేయడం కార్పొరేషన్‌కు తలనొప్పిగా మారింది. ఈ పరిస్థితుల్లో మున్సిపల్ కాంట్రాక్టర్లకు టార్గెట్లు పెట్టారు. ముఖ్యమైన కాంట్రాక్టర్లకు ఒక్కొక్కరికి 20 నుంచి 40వరకు మరుగుదొడ్ల బాధ్యతలు అప్పగించారు.రాత్రి, పగలు కాంట్రాక్టర్లు పనులు చేసి నిర్మాణాలను పూర్తి చేశారు. దీంతో కార్పొరేషన్ లక్ష్యాన్ని సాధించింది. దీనికి తోడు కేశోరాం సంస్థ సబ్సిడీ ధరపై సిమెంట్ అందజేయగా యంగ్ ఇండియా అనే స్వచ్ఛంద సంస్థ 150 వ్యక్తిగత మరుగుదొడ్లకు వినియోగించే బేసిన్లను అందజేసింది. ప్రభుత్వం కూడా ఉచితంగా ఇసుకను అందించింది.



ఇతర రాష్ట్రాల కూలీలు నివసించే ఒరియా కాలనీ

కార్మిక ప్రాంతాల్లో సామూహిక మరుగుదొడ్లు

వలస కూలీలు, కార్మికులు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో సామూహిక మరుగుదొడ్ల నిర్మాణం జరుపుతున్నారు. కార్పొరేషన్ పరిధిలో వివిధ ప్రాంతాల్లో ఇప్పటికే 18 సామూహిక మరుగుదొడ్ల ఉన్నాయి. వీటితో మరో నాలుగు సామూహిక మరుగుదొడ్లు నిర్మిస్తున్నారు. ఇప్పటికే 34వ డివిజన్ పరిధిలోని ఒరియా కాలనీలో ఈ నిర్మాణం పూర్తయ్యింది. 4వ డివిజన్ పరిధిలోని మసీదు ఏరియా, లేబర్ కాలనీల్లో నిర్మిస్తున్నారు. అదే విధంగా 2వ డివిజన్ పరిధిలోని పోచమ్మ టెంపుల్ ఏరియాలో నిర్మాణం జరుగుతుంది.

స్వచ్ఛ్ సర్వేక్షణ్ సర్వేలో ఓడీఎఫ్ కీలకం

కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన స్వచ్ఛ్ సర్వేక్షణ్ సర్వేలో బహిరంగ మలమూత్ర విసర్జన రహిత ప్రాంతం(ఓడీఎఫ్) కీలకం. ఈ సర్వేలో 2000మార్కులకు గాను ఓడీఎఫ్‌కే 600మార్కులు ఉంటాయి. రామగుండం కార్పొరేషన్ గతంలో 22శాతం కూడా ఓడీఎఫ్ లక్ష్యాన్ని చేరుకోక పోవడంతో మార్కులు తగ్గి ర్యాంకింగ్ పడిపోయింది. ఈ సారి ర్యాంకింగ్ పెరిగే అవకాశం ఉంది.

వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలకు మరిన్ని దరఖాస్తులు..

కార్పొరేషన్‌ను ఓడీఎఫ్‌గా ప్రకటించినా వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి వివిధ డివిజన్ల నుంచి దరఖాస్తులు వస్తున్నట్టు తెలుస్తున్నది. ముఖ్యంగా కార్పొరేషన్ శివారు ప్రాంతాల్లో మరుగుదొడ్ల నిర్మాణానికి దరఖాస్తులు వస్తున్నట్టు తెలుస్తున్నది. చాలా వరకు దరఖాస్తులు కార్పొరేటర్ల వద్దే ఉన్నాయి.

అలాగే నాలాలకు నేరుగా డ్రైనేజీ వదిలిన నివాసాలకు ఇప్పటికే చాలా వరకు నోటీసులు ఇచ్చారు. సెప్టిక్ ట్యాంకు నిర్మించుకోవాలని నోటీసులు ఇచ్చినా ఇంకా కొన్ని ప్రాంతాల్లో సెప్టిక్ ట్యాంకుల నిర్మాణం జరుగలేదు. వీటిపై కార్పొరేషన్ దృష్టి పెట్టింది.

క్యూసీఐ పరిశీలన తరువాతే ధ్రువీకరణ

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌ను ఓడీఎఫ్‌గా ప్రకటించినా క్వాలిటీ కంట్రోల్ ఆఫ్ ఇండియా(క్యూసీఐ) ధ్రువీకరణే అంతిమం కానున్నది. త్వరలోన క్యూసీఐ బృందం పర్యటివచనుంది.

విజయవంతమైన 2వ వారం



ASIAN CINEPRIDE - మూసాపేట్ 11.15,2.30,6.15,9.30
ASIAN MULTIPLEX - కూకట్‌పల్లి 10.40,1.30,7.30,10.30
ASIAN అత్తాపూర్ 10.40,1.40,4.20,7.40,10.30
ASIAN RADHIKA కాప్రా 10.30,1.25,7.25,10.30
ASIAN SHIVA GANGA దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.00,9.00
ASIAN CINE SQUARE - ఉప్పల్ 10.30,1.30,4.40,7.20,10.20
ASIAN SHAH SHAHENSHAH ఎ/సి - చింతల్ 11.15,6.15
PRASADS 10.45,2.30,5.00,7.30,10.30
PVR INORBIT MALL 10.20,1.30,4.40,7.50,11.00
PVR RK COMPLEX బంజారాహిల్స్ - 10.30,7.30,11.00
PVR CENTRAL MALL ఎ/సి - 10.20,1.30,7.50,11.00
PVR FORUM MALL 10.20,11.15,1.30,4.40,7.50,10.20,11.00
INOX GVK 11.15,1.00,4.10,7.25,10.40
INOX MP MALL 10.50,12.55,4.00,7.05,10.10
BIG Cinemas AMEERPET 10.10,4.00,7.10,10.20
BIG Cinemas SHAMEERPET ఎ/సి - 10.50,4.30,7.10,10.30
Cinépolis KUKATPALLY 11.10,1.50,4.30,7.15,10.25
Cinépolis CCPL MALKAJGIRI 10.10,1.15,4.20,7.25,10.30
Cinépolis ATTAPUR 10.40,1.40,4.20,7.40,10.30
TIVOLI SECUNDERABAD ఎ/సి - 1.20,7.00,10.15
Cine Planet కోంపల్లి 10.30,1.30,4.30,7.30,10.20
MIRAJ CINEMAS 11.30,2.30,8.00,11.00
T ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ 2.00,6.15,9.00
RVK MULTIPLEX 11.00,4.30,7.30,10.00
ASIAN - హన్మకొండ 10.40,1.40,4.40,7.30,10.25
GEETHA ASIAN - నిజామాబాద్ 10.30,1.30,4.20,7.20,10.30
S2 CINEMAS - వరంగల్ 12.45,3.55,7.05,10.15
SVC ప్రతిమ - కరీంనగర్ 11.00,7.35

శాంతి 70 - నారాయణగూడ
11.15,2.15,6.00,9.00

అర్జున్ - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
ప్రశాంత్ - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

SVC **మహాలక్ష్మి** కాంప్లెక్స్ - కొత్తపేట
11.15,2.15 PM
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి
11.15,2.15,6.15,9.15
సంపూర్ణ - వనస్థలిపురం
11.15,2.15,6.15,9.15
శ్రీదేవి - రామచంద్రాపురం
11.15,2.15,6.15,9.15
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట
11.00,2.00,6.00,9.00
నాగేంద్ర - కర్మన్‌ఘాట్
12.00,3.00,7.00,10.00
రాజ్యలక్ష్మి ఎ/సి - ఉప్పల్
11.00,2.00,6.00,9.00
రంగ 70 ఎ/సి - జీడిమెట్ల
11.00,2.00,6.00,9.00
శారద 70 ఎ/సి - కాప్రా
11.00,2.00,6.00,9.00
స్వప్న 70 ఎ/సి - కాటేదాన్
11.15,6.00,9.00
అలంకార్ - లంగర్‌హౌజ్
11.00,2.00,6.00,9.00

సాయిరంగ - మియాపూర్
11.00,2.00,6.00,9.00
సెన్సేషన్ ఇస్నాపూర్ - ఖైరతాబాద్
11.00,2.00,6.00,9.00
నర్తకి 70 ఎ/సి - అల్వాల్
11.30,2.30,6.30,9.30
ఆరాధన ఎ/సి - తార్నాక
11.00,2.00,6.00,9.00
BR హైటెక్ - మాదాపూర్
11.00,2.00,6.00,9.00
విజేత 70 ఎ/సి - బోరబండ
11.00,2.00,6.00,9.00
సూపర్ ఎ/సి - బాలాపూర్
11.00,2.00,6.00,9.00
రుక్మిణి ఎ/సి - పటాన్‌చెరు
11.00,2.00,6.00,9.00
సంతోష్ - ఇబ్రహీంపట్నం
11.00,2.00,6.00,9.00
శ్రీప్రేమ ఎ/సి - తుక్కుగూడ
11.00,2.00,6.00,9.00

ఈ నెల 25న బ్రహ్మాండమైన విడుదల



PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్
PVR సెంట్రల్ మాల్ - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్
INOX ఎం.పి మాల్ - కాచిగూడ
BIG Cinemas బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట్
BIG Cinemas లియోనియో - శామీర్‌పేట్
Cinépolis మంజీరా మాల్ - కూకట్‌పల్లి
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్
TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్
Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి
MIRAJ మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
ASIAN లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్
ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
ASIAN RADHIKA రాధిక ఎ/సి - కాప్రా
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
Cinetown సినీటౌన్ ఎ/సి - మియాపూర్
RVK MULTIPLEX విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ASIAN SHAH SHAHENSHAH షా షహెన్‌షా ఎ/సి చింతల్
ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
INDRA CINEMAS స్వప్నమాల్ ఎ/సి - బీదర్
మరియు మీ అభిమాన థియేటర్లలో

నేడే చూడండి



తెలుగు వెర్షన్
సప్తగిరి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
11.00,2.00,6.00,9.00

శ్రీకృష్ణ - మహబూబ్‌నగర్ | తిరుమల - కరీంనగర్ | ఆదిత్య 70 ఎంఎం - ఖమ్మం

ఇంగ్లీష్ వెర్షన్
తారకరామ 70 ఎంఎం ఎ/సి - కాచిగూడ
11.00,2.00,6.00,9.00

ప్రసాద్ మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్
10.45,1.00,3.15,5.30,11.00
పివిఆర్ ఫోరంమాల్ - కూకట్‌పల్లి
11.00,1.35,2.55,4.50,7.45,10.40
పివిఆర్ సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
11.10,1.40,5.00,10.20
పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
10.30,2.25,7.40,10.30
పివిఆర్ ఆర్.కె కాంప్లెక్స్ - బంజారాహిల్స్
1.35 & 8.00PM
ఐనాక్స్ జివికె మాల్ - బంజారాహిల్స్
10.35,2.10,5.30,7.45,11.00
ఐనాక్స్ ఎంపి మాల్ - కాచిగూడ
10.20,3.05,8.00,10.20

సినీపోలీస్ మంజీరామాల్ - కూకట్‌పల్లి
11.30,2.10,4.55,7.40,10.20
సినీపోలీస్ మంత్రమాల్ - అంత్తాపూర్
11.40,2.00,4.55,7.25,9.45
సినీపోలీస్ సిసిపిఎల్ - మల్కాజ్‌గిరి
12.00,2.20,4.55,7.50,9.50
బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట
11.30,5.00,10.50PM
బిగ్‌సినిమాస్ లియోనియో - శామీర్‌పేట్
12.00,5.20,10.40PM
మీరజ్ శాలినీశివాని - దిల్‌సుఖ్‌నగర్
5.10,7.50,10.30PM
సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి
11.00AM & 10.25PM

సినీటౌన్ ఎ/సి - మియాపూర్
11.30AM & 6.30PM
టివోలీ సినిమాస్ - సికింద్రాబాద్
11.00AM & 4.30PM
ఏషియన్ ఎంక్యూబ్ - అత్తాపూర్
11.00AM & 7.45PM
ఏషియన్ సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
1.50 & 10.40PM
ఏషియన్ లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట
2.30 & 9.20PM
ఏషియన్ శ్రీదేవి మాల్ - హన్మకొండ
ఏషియన్ గీతా ఉషాప్రసాద్ - నిజామాబాద్
ఎస్2 సినిమాస్ మల్టీప్లెక్స్ - వరంగల్

హిందీ వెర్షన్:
సంతోష్ 70 ఎంఎం - అబిడ్స్
11.30,2.30,6.15,9.15
శ్రీరామా ఎ/సి - బహదూర్‌పుర
11.30,2.30,6.00,9.00

ఇంద్ర స్వప్న మాల్ - బీదర్ | ముక్తా ఎ2 సినిమాస్ - గుల్బర్గా | శెట్టి మల్టీప్లెక్స్ - గుల్బర్గా | మీరా సినిమా - గుల్బర్గా

A WARNER BROS. PICTURES RELEASE

విజయవంతమైన 2వ వారం



సంధ్య 70 ఎంఎం ఎ/సి- ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

PRASADS ఎన్.టి.ఆర్ గార్డెన్స్ - 1.45,8.15
PVR మాదాపూర్ - 11.05,2.10,7.45
PVR బంజారాహిల్స్ - 10.25,4.25
PVR పంజాగుట్ట - 12.00,4.10
PVR 10.35,1.15,7.25,10.15
INOX బంజారాహిల్స్ - 4.25,10.25
INOX కాచిగూడ - 4.30,10.30
Cinemax AMEERPET అమీర్‌పేట్ - 10.20,5.00
Cinemax SHAMEERPET శామీర్‌పేట్ - 2.20,7.50
Cinépolis KUKATPALLY కూకట్‌పల్లి ఎ/సి - 1.55,7.30
Cinépolis మల్కాజ్‌గిరి - 11.10,5.00,10.55
Cinépolis ATTAPUR అత్తాపూర్ ఎ/సి - 1.55,7.30
ASIAN కూకట్‌పల్లి - 1.40,7.40
ASIAN అత్తాపూర్ ఎ/సి - 1.40,7.20
ASIAN RADHIKA కాప్రా ఎ/సి - 4.40,10.40
ASIAN ఉప్పల్ - 10.50,4.30,10.30
Cine Planet కోంపల్లి - 1.25,4.15,10.15
- దిల్‌సుఖ్‌నగర్ 10.45,5.15
ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.15,6.15
MULTIPLEX KVK ఎ/సి - 2.00,4.40,7.30
ASIAN హన్మకొండ - 1.40,7.40
GEETHA ASIAN నిజామాబాద్ - 1.30,10.20
SVC కరీంనగర్ - 6.15,9.15
వరంగల్ - 12.40,3.45,9.20

లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట 11.15,2.45,6.15,9.45
టివోలి ఎక్స్‌ట్రీమ్ - సికింద్రాబాద్ 2.00,4.50,7.40
సినీటౌన్ మల్టీప్లెక్స్ ఎ/సి - మియాపూర్ 2.15,9.45
గంగ మల్టీప్లెక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 2.15PM
షెహన్ షా 70 ఎ/సి - హెచ్ఎంటి చింతల్ 2.30,9.30
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.152.15,6.15,9.15
శ్రీలత - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15
శ్రీనివాస 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
స్వప్న 35 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,6.00
జగదాంబ ఎ/సి - ఘట్‌కేసర్ 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
సెలక్ట్ ఎ/సి - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00
జ్యోతి ఎ/సి - ఐడిఎ బొల్లారం 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00
విమల్ ఎ/సి - బాలానగర్ 11.00,2.00,6.00,9.00
శ్రీదేవి ఎ/సి - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15
లక్ష్మీ కళామందిర్ ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
కృష్ణ సినిమా - నాగారం 11.00,2.00,6.00,9.00
ముకుంద్ ఎ/సి - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

తెలుగు ప్రేక్షకుల్ని ఫిదా చేస్తున్న BLOCKBUSTER



సుదర్శన్ 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.15,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

PRASADS 11.30,5.00,8.15
PVR - మాదాపూర్ 1.00,7.25
PVR - బంజారాహిల్స్ 4.00PM
PVR - పంజాగుట్ట 11.00AM, 7.15PM
PVR - కూకట్‌పల్లి 11.00,7.45,10.30
Cinemax AMEERPET ఎ/సి - అమీర్‌పేట్ 7.30PM
Cinépolis ఎ/సి - కూకట్‌పల్లి 4.50PM
Cinépolis - మల్కాజ్‌గిరి 4.40PM
Cinépolis ATTAPUR - అత్తాపూర్ 7.35PM
TIVOLI 11.00,10.00PM
Cine Planet - కొంపల్లి 1.50,7.40PM
మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్ 4.40PM
ASIAN - ఉప్పల్ 1.45,7.45

ఇసిఐఎల్ - 2.15,9.15
INOX - బంజారాహిల్స్ 2.25,7.25
INOX ఎంపి - కాచిగూడ 4.20PM
ASIAN - కూకట్‌పల్లి 7.30PM
ASIAN - అత్తాపూర్ 1.30PM
ASIAN RADHIKA - కాప్రా 1.40,7.30
ASIAN - దిల్‌సుఖ్‌నగర్ 2.00,6.00
MULTIPLEX KVK - ఎల్‌బినగర్ 2.00,7.30
Cinetown - మియాపూర్ 2.30PM
ASIAN - హన్మకొండ - 4.50PM
GEETHA ASIAN నిజామాబాద్ - 4.40PM
ఎస్2 సినిమాస్ - 2.05,7.35

లక్ష్మీకళా సినీప్రైడ్ - మూసాపేట్ 11.30,2.30,6.15
విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
జ్యోతి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
సుష్మ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
మహేశ్వరి - మహేశ్వరం 11.00,2.00,6.00,9.00

SVC ప్రతిమ - కరీంనగర్ | SVC దేవి - జనగాం | SVC రామకృష్ణ - షాద్‌నగర్

వరంగల్
రామ్ ఎ/సి - వరంగల్
అమృత - హన్మకొండ
జయశ్రీ ఎ/సి - నర్సంపేట్

ఖమ్మం
వినోద ఎ/సి - ఖమ్మం
దుర్గా ఎ/సి - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి
సీతారామా - మణుగూరు

కరీంనగర్
తిరందాజ్ - కరీంనగర్
న్యూఅశోక - గోదావరిఖని
బాలాజీ ఎ/సి - జగిత్యాల

నిజామాబాద్
విజయ ఎ/సి - నిజామాబాద్
ప్రియా ఎ/సి - కామారెడ్డి
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - బోధన్

మహబూబ్‌నగర్
తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్
శ్రీనివాస ఎ/సి - వనపర్తి
వెంకటేశ్వర - గద్వాల్
బాబా - నారాయణ్‌పేట్
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
పరమేశ్వరి - కొత్తకోట

నల్గొండ
తిరుమల ఎ/సి- నల్గొండ
శ్రీనివాస - మిర్యాలగూడ
తిరుమల - సూర్యాపేట్
వసుంధర - భువనగిరి
రంగ ఎ/సి - కోదాడ

ఆదిలాబాద్
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ ఎ/సి - నిర్మల్

మెదక్
సీతారామ ఎ/సి- సిద్దిపేట
రుక్మిణి ఎ/సి - సంగారెడ్డి
మోహన్ -జహీరాబాద్

రంగారెడ్డి
లక్ష్మీ ఎ/సి - తాండూర్
భవాని ఎ/సి - పరిగి

పోతారం చెరువును ఎల్లంపల్లి నీటితో నింపాలి

అఖిలపక్షం ఆధ్వర్యంలో మహాపాదయాత్ర ప్రారంభం

కొడిమ్యాల: ఎల్లంపెల్లి నీటితో మండలంలోని పోతారం చెరువును నింపాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, చొప్పదండి నియోజక వర్గ ఇన్‌చార్జ్ మేడిపెల్లి సత్యం అన్నారు. ఆదివారం కొడిమ్యాల మండలంలో అఖిల పక్షం ఆధ్వర్యంలో మహాపాదయాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ చొప్పదండి నియోజకవర్గంలోని అన్ని మండలాల్లోని చెరువులను ఎల్లంపెల్లి నీటితో నింపాలని కోరారు. ఏడాది కాలంగా తాము ఎన్ని ధర్నాలు, రాస్తారోకోలు చేసిన ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. కొడిమ్యాల మల్యాల మండలాల ప్రజల తాగు,సాగునీటి ఇబ్బందులను తీర్చకుంటే వచ్చే వర్షాకాల సమావేశాల్లో అసెంబ్లీని ముట్టడి చేస్తామని హెచ్చరించారు. అంతక ముందు జిల్లా టీడీపీ అధ్యక్షుడు అయిల్నేని సాగర్‌రావు మాట్లాడుతూ ఎల్లంపెల్లి నీటితో ముందుగా కొడిమ్యాల మండలంలోని పోతారం చెరువును నింపాలని ఉన్నా అధికారులు, నాయకులు పట్టించుకోవటం లేదన్నారు. పోతారం చెరువును నింపి సూరంపేట చెరువులోకి నీటిని తరలించాలన్నారు. చొప్పదండి నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్ లింగంపెల్లి శంకర్ మాట్లాడుతూ ఎల్లంపెల్లి నీటితో చొప్పదండి నియోజక వర్గంలోని 46 చెరువులు నింపటమే లక్ష్యం కాగా ఈ నీటిని సిద్దిపేటకు తీసుక పోవటమెందుకు అని ప్రశ్నించారు. నియోజకవర్గానికి లక్ష ఎకరాల భూమికి సాగు నీటిని అందిస్తామని ఇచ్చి న హామీని నెరవేర్చలేదన్నారు. పోతారం చెరువును ఎల్లంపెల్లి నీటితో నింపటానికి కోనాపూర్ గ్రామస్తులు కోర్టుకు వెళ్లారని కుంటి సాకులు చెప్పుతున్నారని కొడిమ్యాల గ్రామ సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి అన్నారు. కోనాపూర్ గ్రామస్తులు చెరువులో నీటిని నింపటానికి వ్యతిరేకం కాదన్నారు. అంతక ముందు అఖిల పక్షం నాయకులు వివిధ గ్రామాల రైతులు పోతారం చెరువును పరిశీలించారు. రెండు రోజుల పాటు కొనసాగనున్న మహా పాదయాత్రకు కొడిమ్యాల మల్యాల మండలాల రైతులు, నాయకులు హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ మహాపాదయాత్రలో అఖిల పక్షం నాయకులు మాజీ ఎమ్మెల్యే సుద్దాల దేవయ్య, అనుమండ్ల రఘు, మల్లిఖార్జున్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, కొత్తూరి స్వామి, గుర్రం నర్సాగౌడ్, గజ్జెల కర్ణాచారి, బూస గంగాధర్, సామల లక్ష్మన్, రాజేశం, రేకులపెల్లి రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, దెవెందర్, గడ్డం జీవన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, మ్యాకల మల్లేశం, మల్లారెడ్డి, పోలు శ్రీనివాస్, మహేష్, చంద్రశేఖర్, నారాయణ, దిలీప్, పాలకుర్తి శ్రీనివా స్, గంగాధర్, మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



పాదయాత్ర చేస్తున్న అఖిల పక్షం నాయకులు రైతులు

రాజన్న సేవలో మహారాష్ట్ర మంత్రి



మంత్రికి రాజన్న చిత్రపటం అందజేస్తున్న ఆలయ సూపరింటెండెంట్ నటరాజ్

వేములవాడ: మహారాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, అటవీ శాఖ మంత్రి సుధీర్ మునుగంటివార్ వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఆదివారం మధ్యాహ్నం వేళలో కుటుంబ సమేతంగా శ్రీస్వామివారిని దర్శించుకొని అభిషేక పూజలో పాల్గొన్నారు. ప్రత్యేక పూజల అనంతరం ఆలయ అర్చకులు ఆశీర్వచనం గావించగా, ఆలయ సూపరింటెండెంట్ కె.నటరాజ్, పిఆర్వో చంద్రశేఖర్ మంత్రి దంపతులకు శ్రీస్వామివారి చిత్రపటం, ప్రసాదం అందజేసి సత్కరించారు. రాజన్న దర్శనం కోసం వచ్చిన మంత్రి సుధీర్ మునగంటివార్‌కు జిల్లా కలెక్టర్ కృష్ణభాస్కర్, ఆర్డీవో పాండురంగ, తహసీల్దార్ నక్క శ్రీనివాస్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, నగరపంచాయతీ చైర్‌పర్సన్ నామాల ఉమ లక్ష్మీరాజం, బీజేపీ నేతలు రేగుల మల్లికార్జున్, బండ మల్లేశం, సంటి మహేశ్, టీఆర్ఎస్ నేతలు పుల్కం రాజు, అన్నారం శ్రీనివాస్, ఆరె సత్యనారాయణ తదితరులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పోలీసులు మంత్రికి గౌరవ వందనం సమర్పించారు.

స్వామిని దర్శించుకుంటే కొత్త శక్తి వస్తుంది..

మహారాష్ట్ర మంత్రి సుధీర్ మునగంటివార్

వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారిని దర్శించుకున్న ప్రతిసారి తనకు కొత్త శక్తి వస్తుందని మహారాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, అటవీ శాఖ మంత్రి సుధీర్ మునుగంటివార్ అన్నారు. రాజన్న దర్శనం అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారు తమ ఇలవేల్పు అని, శ్రీస్వామివారిని దర్శించుకోవడం ద్వారా తనకు కొత్త శక్తి లభిస్తుందని, తద్వారా తాను ఎప్పటికప్పుడు ప్రజలకు మరింత అంకితభావంతో సేవ చేయలగలుగుతున్నానని అన్నారు. మహారాష్ట్ర, తెలంగాణ ప్రజలు సుఖశాంతులతో ఉండాలని రాజన్నను వేడుకున్నట్లు వెల్లడించారు. మంత్రి సుధీర్ మునగంటివార్ పర్యటన సందర్భంగా వేములవాడ డీఎస్పీ అవధాని చంద్రశేఖర్, సీఐలు ఎ.శ్రీనివాస్, వి.మాధవి నేతృత్వంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.



మహారాష్ట్ర మంత్రి సుధీర్ మునగంటివార్‌కు స్వాగతం పలుకుతున్న జిల్లా కలెక్టర్ కృష్ణభాస్కర్, ప్రతాప రామకృష్ణ, నామాల ఉమ

వేములవాడలో భక్తుల రద్దీ

వేములవాడ: శ్రీరాజరాజేశ్వర స్వామి క్షేత్రం ఆదివారం భక్తులతో సందడిగా మారింది. శ్రావణమాసం మాసశివరాత్రి కలిసి రావడంతో వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు ఆదివారం వేములవాడకు తరలివచ్చారు. ఈ సందర్భంగా వారు ఆలయ కళ్యాణకట్టలో తలనీలాలు సమర్పించి ధర్మగుండంలో పవిత్ర స్నానాలు ఆచరించి రాజన్నను దర్శించుకున్నారు. భక్తుల రద్దీ అధికంగా ఉండడంతో లఘు దర్శ నం అమలు చేశారు. కాగా, అభిషేక పూజను నాగిరెడ్డి మండపంలోని శ్రీసోమేశ్వరాయంలో నిర్వ హించారు. ఆలయ ఈవో దూస రాజేశ్వర్ నేతృత్వంలో ఏఈవోలు దేవేందర్, ఉమారాణి, హరికిషన్, సూపరింటెండెంట్లు కె.నటరాజ్, వరి నర్సయ్య, హరిహరనాథ్, పరిశీలకులు నర్సింహమూర్తి, విద్యాసాగర్, పీఆర్వో చంద్రశేఖర్ ఏర్పాట్లు పర్యవేక్షించారు.

నేడు లఘుదర్శనం

శ్రీరాజరాజేశ్వర క్షేత్రంలో సోమవారం లఘు దర్శనం అమలు చేయనున్నారు. శ్రావణమాసం చివరి సోమవారం సందర్భంగా భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని లఘు దర్శనం అమలు చేయాలని నిర్ణయించినట్లు ఆలయ ఈవో దూస రాజేశ్వర్ వెల్లడించారు.



భక్తులతో రద్దీగా ఉన్న ఆలయ ప్రాంగణం

భక్తజన సంద్రంగా నాంపెల్లి గుట్ట



నాంపెల్లి కొండపై భక్తుల కోలాహలం

వేములవాడ టౌన్: శ్రావణ మాసం చివరి ఆదివారం, సెలవు దినం కావడంతో నాంపెల్లి గుట్ట జనసంద్రంగా మారింది. వేములవాడ మండలం నాంపెల్లి శ్రీ లక్ష్మీనృసింమాస్వామి వారికి శ్రావణ మాసంలో పట్టెనామాలు, బియ్యం, నైవేద్యాన్ని సమర్పించి మొక్కులు సమర్పించుకోవడం ఎన్నో యేళ్లుగా ఆనవాయితీగా వస్తోంది. ఆదివారం సెలవు దినం కావడంతో వేములవాడ, తిప్పాపూర్, నాంపెల్లి, రుద్రవరం, కొడుముంజ, అనుపురం, మారుపాక ,చంద్రగిరి, ఆగ్రహారం, సంకెపెల్లి ఆరెపెల్లి, కోదురుపాక, నిలోజ్‌పల్లి గ్రామాల భక్తులు తరలివచ్చారు. మొదట ఆంజ నేయ స్వామి ఆలయాన్ని సందర్శించి అక్కడి నుంచి కొండపైన వున్న శ్రీలక్ష్మీనృసింహస్వామిని దర్వించుకున్నారు. ఆలయ గోపురం చుట్టు కర్రలతో ఏర్పాటు చేసిన క్యూలైన్‌లలో భక్తులు సుమారు 2 గంటలకు పైగా వేచి వుండి శ్రీస్వామి వారిని దర్శించుకున్నారు.

సాహిత్యానికి సిరిసిల్ల ఒక మహా సముద్రం

● తెలంగాణ రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జూకంటి ● ఏడుపదుల పుస్తకాన్ని ఆవిష్కరించిన కవులు

సిరిసిల్ల టౌన్: సాహిత్యం జీవితాన్ని సుసంపన్నం చేస్తుందని, సాహిత్యానికి సిరిసిల్ల ప్రాంతం ఒక మహా సముద్రమని తెలంగాణ రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జూకంటి జగన్నాథం అన్నారు. ఆదివారం సిరిసిల్ల పట్టణం గాంధీనగర్‌లోని హనుమాన్ దేవాలయంలో సిరిసిల్ల సాహితీ సమితి ఆధ్వర్యంలో శ్రీ రామానుజుల వారి దివ్య చరిత్రపై కవి సమ్మేళనం నిర్వహించారు. అనంతరం సిరిసిల్ల సాహితీ సమితి అధ్యక్షుడు పోరండల్ల మురళీధర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రముఖ రచయిత్రి మడుపు రత్నాదేవి రచించి ముద్రించిన ఏడు పదుల పుస్తకాన్ని కవులు ఆవిష్కరించారు. అనంతరం ఏడుపదుల పుస్తకాన్ని రచించిన కవియిత్రి రత్నాదేవిని మెమోంటో, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జూకంటి జగన్నాథం మాట్లాడుతూ సిరిసిల్ల ప్రాంతం సాహిత్యానికి మహాసముద్రమని, ఇక్కడి మానేరు, మూలవాగుల నీటి గల గల చప్పుళ్లతో జల జల ప్రవహిస్తోందని, అటువంటి సాహిత్య ప్రవాహంలో మరొక ఏరు మడుపు రత్నాదేవని కొనియాడారు. రచయిత్రి 60 సంవత్సరాల జీవితంలో ఏడు పదులు పుస్తకం తీసుకురావడం ఏడు పదుల జీవితానికి సంకేతమని కొనియాడారు. ఏడు పదుల పుస్తకంలో సామాజికమైన కవితలేన్నో రాసారని అన్నారు. మహిళ చైతన్యం కోసం తపించే రత్నాదేవిని మహిళలు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. సిరిసిల్ల సాహితీ సమితి ప్రధాన కార్యదర్శి జనపాల శంకరయ్య, వివేక రచయితల సంఘం అధ్యక్షుడు వాసరవేణి పరశురాంలు మాట్లాడుతూ ఏడు పదులు పుస్తకంలో కవి హృదయం స్పందన, బాల్యం, అమ్మ, జీవితం, కరీంనగర్ గుట్టలు, స్త్రీ ముక్తి, జనం మనిషి కవితలలో జీవితాన్ని ఆవిష్కరించడం కదిలించిందన్నారు. ఈ కార్యక్రమంలో కవులు కొక్కుల రాజేశం, పద్మకుమారి, తుమ్మన్నపల్లి రామస్వామి, మురారి పంతులు, ఎంబేలు లక్ష్మీనారాయణ, రామారావు, నర్సింహచారి, అంజనేయులు, బాలయ్య, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



రచయిత్రి మడుపు రత్నాదేవిని సన్మానిస్తున్న కవులు

పాల్వంచ వాగు పరవళ్లు.. మానేరులోకి వరద నీరు..

గంభీరావుపేట: గంభీరావుపేట మండలం నర్మాల ఎగువమానేరులోకి పాల్వంచ వాగు ద్వారా వరద నీరు వస్తోంది. ఎగువ ప్రాంతం కామారెడ్డి జిలాల్లో కురిసిన భారీ వర్షాల కారణంగా పాల్వంచ వాగు పొంగి పొర్లుతోంది. దీంతో మానేరు ప్రాజెక్టుకు జీవనాధారమైన వాగుల్లో ఒకటైన పాల్వంచ వాగు నుంచి వరద నీరు మానేరులోకి వచ్చి చేరుతోంది. వర్షాలు ఇదే విధంగా ఉంటే పాల్వంచ వాగు ఉధృతి మరింత పెరిగే అవకాశం ఉంది. పాల్వంచ వాగు నుంచి వరద నీరు వస్తుండటంతో ఈ ప్రాంత ప్రజల్లో ఆనందం వ్యక్తమవుతోంది.



ప్రవహిస్తున్న పాల్వంచ వాగు